భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 215 గురువారం , సెప్టెంబర్ 03, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

## నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

- పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు
- రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా..?
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ
- మీడియా ముందు సంచల వ్యాఖ్యలు


2లో

## ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో

# ప్రారంభించండి

### - కేంద్ర రోణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు మిగతా2లో...



## తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

### - కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02 :** తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని మిగతా2లో...

## నేపాల్‌లో వరద బీభత్సం..

### 1,127 చేరిన మృతుల సంఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02 :** హిమాలయ దేశం నేపాల్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా మృతుల సంఖ్య బుధవారం నాటికి 1,127కు చేరినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. వారం రోజులైనా వేలాది మంది ఆచూకీ తెలియకపోవడంతో సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు గాలింపు, సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. చిత్వాన్‌లో మిగతా2లో...



## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

### - ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం


2లో

## వైఎస్ వర్ధంతి సందర్బంగా

# నివాళులు

### తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్



**అమరావతి, సెప్టెంబర్ 02 :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకు న్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. మిగతా2లో...



## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02 :** రాష్ట్రపతి ద్రౌపది ముర్మూతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమా వేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధి ంచిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా మిగతా2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- ఎటు చూసినా విధ్వంసం, వికృతం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు
- రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే
- కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్


2లో

## తెలంగాణ చరిత్రను

# తుడిచేస్తున్నారు..

- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..!
- సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట మిగతా2లో...

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

- రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు
- అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెళుతున్నాం
- వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

# ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్ఠాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ౕశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో – 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో–2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాల నలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెం డర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. ఢిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్–ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు.

# నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏంటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది.

ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు.

సాధ్యమై నంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు.

ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు.

కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు.

అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు. హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీరులకు నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళులర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్‌గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండా ను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపి వేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శిం చిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు.

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్–1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# నేపాల్‌లో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

348, నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మృతదేహాలు వెలికితీశారు. ఇంకా వందలాది మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సాయం అందిస్తున్నారు

# అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబర్ 02 :**అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్లు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్ట్రన్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ వర్ధంతి సందర్బంగా నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి.వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

# వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

● బిఆర్ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్మంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్దాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014–18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్మంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

## పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో
# అష్ట మహాకాళి హోమాలు



- **120 ఏళ్లకు ఒకసారి జరిగే అరుదైన మహా హోమం.. 6, 7, 8 తేదీల్లో వైభవంగా నిర్వహణ**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శంకర్‌పల్లి, సెప్టెంబర్ 2, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడెం గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ఈనెల 6, 7, 8 తేదీల్లో మూడు రోజుల పాటు అష్ట మహాకాళి హోమాలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఎర్రవల్లి మాధవరెడ్డి తెలిపారు. అమిత్ స్వామీజీ ఆధ్వర్యంలో ఈ మహా హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు 120 సంవత్సరాలకు ఒకసారి జరిగే అత్యంత అరుదైన మహా హోమంగా దీనికి విశిష్టత ఉందని చైర్మన్ తెలిపారు. ఈ పవిత్ర కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని,హోమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించనున్న అన్నదాన కార్య క్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎర్రవల్లి మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వైఎస్ఆర్ వర్ధంతి





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 2 :** కార్యక్రమానికి హాజరైన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ వైస్ చైర్మన్ పీసీసీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ డిసిసి అధ్యక్షుడు తోటకుర జంగయ్య యాదవ్, డాక్టర్ వైఎస్ఆర్ 17 వ వర్ధంతి కార్యక్రమం మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది అట్టి కార్యక్రమనికి డిసిసి ప్రెసిడెంట్ తోటకూర జంగయ్య యాదవ్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ వైస్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ హాజరు కావటం జారిగింది ఈ సందర్భంగా వారు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి,గురించి మాట్లాడటం జరిగింది.

## పౌర విమాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడుతో
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ



- **ఆదిలాబాద్, మామూనురు సహా ఇతర ఎయిర్ పోర్ట్‌లపై కేంద్ర మంత్రితో చర్చిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్2:** పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి.

# ఆరు గ్యారంటీలపై 'బాకీ కార్డులు' పంపిణీ



- **కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై జూబ్లీహిల్స్‌లో నిరసన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 భవిషత్త్ ప్రజాపాలనా:** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సెప్టెంబరు 1 నుంచి 8వ తేదీ వరకు చేపట్టనున్న నిరసనల్లో భాగంగా బుధవారం యూసుఫ్‌గూడ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాజు పటేల్, దేదీప్య, వివిధ డివిజన్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి చేయూత..
# 278 మందికి రూ.50 వేల ఆర్థిక సాయం





- **13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు జనరేటర్లు, టూల్ కిట్ల పంపిణీ**
- **రంగారెడ్డి జిల్లాలో మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేసిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్ 2 :** మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మాట్లాడుతూ, విస్తృతమైన, వైవిధ్యభరితమైన పారిశ్రామిక ప్రాంతాలు ఉండటం వల్ల రంగారెడ్డి జిల్లా దేశంలోని అత్యంత సంపన్న జిల్లాల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలు తమ పనిలో ఎంతో సమర్థులని, వారికి బలమైన వృత్తిపరమైన విలువలు ఉంటాయని అన్నారు. మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు, జనరేటర్లు, టూల్ కిట్లు, ఇతర సంక్షేమ పథకాలను మహిళలు పూర్తిస్థాయిలో వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని మంత్రి





మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ లి అన్నారు. రంగారెడ్డి జిల్లాలో బుధవారం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ టీజీ ఎంఎఫ్సి చైర్మన్ లిమొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్‌లితో కలిసి మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం, జీవనోపాధి ప్రోత్సాహకాలను మంత్రి పంపిణీ చేశారు. 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' కింద 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున మంత్రి చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సాయం మహిళలు, వారి కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా 'మైనారిటీ కమ్యూనిటీకి తుర్క కాశా పునరావాసం' పథకం కింద 13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు ఒక్కొక్కటి రూ.60,000 విలువైన జనరేటర్, టూల్ కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వీటి ద్వారా వారు స్వయం ఉపాధి పొందడంతో పాటు తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ సూచించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మైనారిటీ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, మైనారిటీల సంక్షేమంపై ఆయనకు ఎంతో ఆందోళన, చిత్తశుద్ధి ఉందని మంత్రి తెలిపారు. మదీనా బస్సు అగ్నిప్రమాద ఘటన జరిగిన వెంటనే బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి నిమిషాల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవడం మైనారిటీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా హజ్ ఏర్పాట్లకు సంబంధించిన పనుల కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రూ.7 కోట్లు మంజూరు చేయడం, మైనారిటీ కమ్యూనిటీ అవసరాలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత జ్ఞాపకాన్ని పంచుకున్న మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, కుట్టు మిషన్లతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. తాను చిన్నతనంలో ఉన్నప్పుడు తన తల్లి తనకు దుస్తులు కుట్టి ఇచ్చేవారని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఉపయోగించే కుట్టు మిషన్లు నిర్వహించడం అంత సులభంగా ఉండేది కాదని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న మిషన్లు మరింత సులభంగా పనిచేయడంతో పాటు అనేక ఆధునిక సదుపాయాలను కలిగి ఉన్నాయని చెప్పారు. తన క్రికెట్ కెరీర్‌ను ప్రస్తావిస్తూ మంత్రి సరదాగా స్పందించారు. "నేను టెస్ట్ ప్లేయర్‌ను. నిధుల కోసం నాయకులు కోరిన డిమాండ్ల విషయంలో కూడా నేను సెంచరీ కొడతానని హామీ ఇస్తున్నాను" అని అన్నారు. మహిళలు, యువత స్వయం ఆధారితంగా ఎదిగేలా వారికి అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పించాలని మంత్రి అన్నారు. "చేపలు పట్టడం నేర్పించాలి. అలా చేస్తే వారు తమకు తాము ఆహారం సమకూర్చుకోవడంతో పాటు ఇతరులకు కూడా అండగా నిలవగలరు" అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువతకు మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. తన క్రికెట్ కెరీర్‌లోనూ, మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడంలోనూ ప్రజల మద్దతు ఎంతో కీలకమైందని అన్నారు. "నేను పదవిలో ఉన్నంతకాలం మీ కోసం పనిచేస్తాను" అని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. యువత గురించి మంత్రి మాట్లాడుతూ, ముఖ్యంగా పాతబస్తీలోని యువతకు కమ్యూనిటీ నాయకులు, పెద్దలు సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఇతర ఉత్పాదక కార్యక్రమాల ద్వారా యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. టి జి ఎం ఎఫ్ సిచైర్మన్ శ్రీ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ, మైనారిటీ కమ్యూనిటీ సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి, మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చీఫ్ విప్ & ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ శ్రీ బొగ్గారపు దయానంద్, అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, ఐఏఎస్ రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు ఐఎన్‌టీయూసీ ఘన నివాళి

- **పేదల సంక్షేమమే వైఎస్సార్ పాలనకు ప్రతీక**
- **ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ కేకేసీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేద రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లను పంపిణీ చేశారు.

**సంక్షేమ పథకాలతో పేదలకు అండగా..**



ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలాన్ని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన పాలనా కాలంగా అభివర్ణించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు, పేదలు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. "పేదవాడి ఆరోగ్యం, రైతు సంక్షేమం, విద్యార్థి భవిష్యత్తు, కార్మికుడి జీవన భద్రతకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రజా నాయకుడు వైఎస్సార్. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ కోట్లాది మంది ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయి. ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా వైఎస్సార్ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు" అని అన్నారు.

**ఆరోగ్యశ్రీతో పేదలకు వైద్య భరోసా**

వైఎస్సార్ హయాంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. ఖరీదైన వైద్యం చేయించుకునే స్థోమత లేని నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో కూడా ఉచితంగా వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అత్యవసర వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో 108 అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. అదేవిధంగా విద్యార్థుల ఉన్నత విద్యకు అండగా నిలిచేలా ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతుల రుణమాఫీ వంటి నిర్ణయాలు తీసుకొని వ్యవసాయ రంగానికి భరోసా కల్పించారని అన్నారు.

**కార్మికులు, పేదల సంక్షేమమే లక్ష్యం**

కార్మిక వర్గాల సంక్షేమానికి కూడా వైఎస్సార్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని ఐఎన్‌టీయూసీ నాయకులు పేర్కొన్నారు. పేదలు, రైతులు, కార్మికులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే వైఎస్సార్ ఆలోచనా విధానమని తెలిపారు. "వైఎస్సార్ చూపిన సంక్షేమ మార్గం ప్రజా సేవకు స్ఫూర్తి. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి. కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాడుతుంది. వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి"అని నాయకులు పిలుపునిచ్చారు.

**రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్ల పంపిణీ**

వర్ధంతి సందర్భంగా కేవలం నివాళులకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ ప్రజా సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ పేదలకు, బాధితులకు అండగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు.

**కార్యక్రమంలో పలువురు నాయకులు**

ఈ కార్యక్రమంలో కేకేసీ జనరల్ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి, ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఎస్.కె. ప్రసన్న, కార్యదర్శి జిల్లా శ్రీనివాస్, నందారం రమేష్, మల్కాజ్‌గిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్ము యాదగిరి, గంధం కృష్ణతో పాటు ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ఆయన చేసిన ప్రజా సేవలను స్మరించుకున్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, విద్యార్థుల భవిష్యత్తు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని నాయకులు అన్నారు. "వైఎస్సార్ భౌతికంగా దూరమైనా.. పేదల కోసం ఆయన చేసిన సేవలు, ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల పట్ల ఆయన చూపిన ఆప్యాయత ఎప్పటికీ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంటాయి" అని ఐఎన్‌టీయూసీ నాయకులు పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
## శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెండేళ్ల నమ్మకం

- సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో భాగంగా కోడుమూరు మండలం ఎర్రదొడ్డి గ్రామంలో పాల్గొన్న

**కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**






**కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం – సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమంలి కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిదిలో ఎర్రదొడ్డి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం-సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీబూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జ్‌లు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ గౌ రెడ్డి పల్లి మరియు ఎంపీహెచ్ఎస్ లక్నారం
# పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసిన

**ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి**





**తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఎం పి హెచ్ ఎస్ లక్నరం, మరియు జెడ్ పి హెచ్ ఎస్ గౌరెడ్డిపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మొదట లక్నారం పాఠశాలను సందర్శించి అక్కడ నూతనంగా నిర్మించిన వంటగదినీ పరిశీలించడం జరిగింది. మరియు నాలుగవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు టీ ఎల్ ఎం వినియోగించి బోధన చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి కాయ గురలు నాణ్యతతో రుచికరంగా చేయాలని వంట మాతలకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేశారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ,ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమము అమలులో టిఎల్ఎం వినియోగము, రెమిడీయేషన్ క్లాసులు, మరియు మంత్లీ సామర్థ్యాలను సాధించాలని ప్రతిరోజూ లైబ్రరీ బుక్స్ చదివించి విద్యార్థుల రీడింగ్ సామర్థ్యాలను పెంచాలని సూచించారు. తర్వాత పాఠశాలలోని ఎఫ్ఏ, లైబ్రరీ, పిటిఎం, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, తదితర రికార్డులను పరిశీలించారు. తర్వాత జెడ్ పి హెచ్ ఎస్ గౌరెడ్డిపల్లి పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆకుకూర పప్పు రుచికరంగా చేయాలని ప్రతివారం తప్పనిసరి మూడు గుడ్లు అందించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సిలబస్లు పూర్తి చేయాలని ఈ నెలలో ఎఫ్ఏ2 పరీక్షలు నిర్వహించాలని మరియు ఖాన్ అకాడమీ కార్యక్రమాలను ప్రతి విద్యార్థి చేసే విధంగా చూడాలని, మరియు విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచాలని సూచనలు చేయడం జరిగింది. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేయడం జరిగింది. ఎంఈఓ వెంట సి అర్ పి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ బీ ఆర్ ఎస్ ఎల్ పి.విప్ కె.పి.వివేకానంద ప్రెస్ మీట్ తెలంగాణ భవన్



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 2 :** కాంగ్రెస్ వెయ్యి రోజుల దోపిడీ,అరాచక పాలన,అవినీతి పాలనపై కార్యాచరణ బిఆర్ఎస్ తీసుకుంది.. సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన, ఆక్రోషంతో కేసీఆర్ పైన వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు.. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది.. ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారు. సీఎం కార్యాలయం నుంచి బోగస్ ప్రకటన రిలీజ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై శ్వేతపత్రం రిలీజ్ చేసి చర్చ చేపట్టాలి. రేవంత్ రెడ్డి నందిఓ, పందిఓ, పందికొక్కుఓ నిరూపించుకోవాలి.. రేవంత్ రెడ్డి సోదరులతో, అనుచరులతో, డ్రైవర్లతో రాజ్యాంగేతర శక్తిగా మారారు. రేవంత్ రెడ్డి చెంచాలు పందికొక్కుల్లా దోచుకుంటున్నారు. రేవంత్ రెడ్డి సోదరులు దోచుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పింది. మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు రేవంత్ రెడ్డి పదవులు ఇచ్చారు అంట, రేవంత్ రెడ్డి యజమాని వాళ్ళు నీ కింద పని చేసే జీతగాళ్లా...? రేవంత్ రెడ్డి కంటే ముందు నుంచే వాళ్ళు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఇప్పటి వరకు వాళ్ళు స్పందించలేదు. మీకు ఆత్మ గౌరవం లేదా...? 2001లో రేవంత్ గోడలకు సున్నాలు వేసుకుంటున్నారు. కేసీఆర్ ఎమ్మెల్యేగా అయినప్పుడు రేవంత్ రెడ్డిది చెడ్డీలు వేసుకునే వయసు రేవంత్ రెడ్డికి సీఎం కాగానే అహంకారం అయింది.. కొడంగల్‌లో ఎమ్మెల్యేగా ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను అని రేవంత్ రెడ్డి దొంగ మాటలు మాట్లాడారు.. వెయ్యి రోజుల పాలనపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉండాలి. తండ్రి వయసు ఉన్న కేసీఆర్ ను పట్టుకుని రేవంత్ రెడ్డి అసభ్యంగా మాట్లాడుతున్నారు. కేసీఆర్ తప్పకుండా ప్రజా క్షేత్రంలోకి వస్తారు. అసెంబ్లీ నియమ నిబంధనల మేరకు కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారు. గతంలో ఎన్టీఆర్,కరుణానిధి, జయలలిత,చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీకి పోలేదు. రేవంత్ రెడ్డిని గద్దె దింపే కార్యాచరణ రెడీ చేస్తున్నాం.. ప్రధాన ప్రతిపక్ష నేతను రాజీనామా చేయాలనే ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు.. ఐదు ఏళ్ళు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం సీఎంగా కొనసాగించాలి. రేవంత్ రెడ్డి నిజ స్వరూపం ప్రజలకు తెలుస్తుంది. చాణక్య స్ట్రాటజీ అనే సర్వే సంస్థ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ కంటే 3 శాతం బీఆర్ఎస్ పార్టీ ఎక్కువగా వుంది..ఎన్నికల నాటికి ఇది 20 శాతానికి పెరుగుతుంది. రేవంత్ రెడ్డి ఆర్టీఐ ఏజెంట్ సీఎంగా ఉండి కూడా బ్లాక్ మెయిల్ మానడం లేదు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్యేగా పనితీరులో రేవంత్ రెడ్డి 7 వ స్థానంలో ఉన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా,ఎంపీగా ఫెయిల్ అయ్యారు.. సీఎంగా పనికి వస్తారా.. రేవంత్ రెడ్డి స్వంత పార్టీ పెట్టడానికి డబ్బులు వసూలు చేస్తున్నారు. రేవంత్ కాంగ్రెస్ అనే పేరుతో కొత్త పార్టీ పెట్టుకుంటారు. కాంగ్రెస్ వాళ్లు ప్రజల దగ్గరకు వెళ్తే బట్టలు విప్పి కొడతారు. అసెంబ్లీలో చర్చకు ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నాం..

(ప్రెస్ మీట్‌లో బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు).

# కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో
## తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు సమావేశాలు



- రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్ 2:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలువురు ఉన్నతాధికారులతో బుధవారం సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కటికితాల శ్రీనివాస్, కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్ లను తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలు, కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయా సమావేశాల్లో చర్చించారు. కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కటికితాల శ్రీనివాస్‌తో జరిగిన సమావేశంలో తెలంగాణలో పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పట్టణ మౌలిక వసతులకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్‌తో జరిగిన సమావేశంలో రాష్ట్రంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధి, రహదారి అనుసంధానం, జాతీయ రహదారులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో ముందుకు సాగేందుకు ఈ సమావేశాలు దోహదపడనున్నాయి.

# సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు పూర్తిగా అవాస్తవం

- భూగర్భ గనులను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదీ లేదు
- సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్ 2 :** సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని పేర్కొంది. బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా, మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రతకు, పారిశ్రామిక అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నట్లు వెల్లడించింది.



**నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు**

సింగరేణిలోని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని నష్టాలను సాధ్యమైనంత మేర తగ్గిస్తూ వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. భూగర్భ గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది.

**శాంతిఖని గనిపై ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనం కోసమే**

భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా, నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు యాజమాన్యం వివరించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2వ తేదీన ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ప్రకటన జారీ చేసి, ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించడం జరిగింది. తొలుత జనవరి 15వ తేదీ వరకు గడువు ఇవ్వగా ఏ సంస్థ కూడా ఆసక్తి వ్యక్తం చేయలేదు. అనంతరం గడువును జనవరి 22వ తేదీ వరకు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చింది. అయితే తదుపరి దశలో ఆ సంస్థ కూడా ఈ ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఈ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోవడంతో దానిని విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. శాంతిఖని గనికి సంబంధించి జారీ చేసిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది. భూగర్భ గనులను మరింత సమర్థ వంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉపాధి కల్పించడమే సింగరేణి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొంది. వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

# ములుగు జిల్లా పాలంపేటలోని 'గొల్లల గుడి'కి
# జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు



- భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ)

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్ 2 :** తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్- IIలోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ii) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు-పురావస్తు ప్రదేశాలు-అవశేషాల చట్టం-1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప-సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది. ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది. ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.




# ప్రకృతి పరిరక్షణపై అవగాహన కోసం ఎంవోయూ



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పులపై విద్యా అవగాహన కోసం అంకితభావంతో పనిచేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ సంస్థ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల, నాగర్‌కర్నూల్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకునేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ రజనీకాంత్ బుధవారం ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా కళాశాలలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రకృతి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందించి, ప్రకృతిని కాపాడేందుకు అవసరమైన అవగాహన కల్పించడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.

# కెపిహెచ్ బిలో గజం భూమి రూ. 2.70 లక్షలు







- మరోసారి రికార్డు ధరలకు అమ్ముడుపోయిన హౌసింగ్ బోర్డు భూములు
- రూ.47.14 కోట్ల మేర ఆదాయం

**హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి గౌతం**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబరు 2:** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓపెన్ ప్లాట్లకు మరోసారి భారీ ధర పలికింది. ఎటువంటి వివాదాలు లేని, అన్ని వసతులతో అభివృద్ధి చెంది మంచి డిమాండ్ ఉన్న కెపిహెచ్ బి ప్రాంతంలోని ప్లాట్లు బహిరంగం వేలంలో రికార్డు ధరలకు అమ్ముడుపోయాయి. కెపిహెచ్ బి7 ఫేజ్‌లోని 16 ఎంఐజి ప్లాట్లకు బుధవారం నాడు బహిరంగ వేలం నిర్వహించగా, ఒక చదరపు గజం భూమిని 2.70 లక్షలకు (రెండు లక్షల డెబ్బై వేలకు) కొనుగోలు చేశారు. ఈ ప్లాట్ల బహిరంగ వేలం కోసం ఆగస్టు 10 వ తేదీన హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్లాట్లకు చదరపు గజానికి కనీస ధర రూ. 1.60 లక్షలుగా నిర్ధారించగా, చదరపు గజం రూ.2.70 లక్షలకు అమ్ముడు పోయిందని, మరో ప్లాట్ ను చదరపు గజం రూ.2.36 లక్షలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. ఇంకో రెండు ప్లాట్లను 2.06 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేసారని తెలిపారు. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలం పాటలో తమకు నచ్చిన ప్లాట్లను దక్కించుకోడానికి మొత్తం 19 మంది బిడ్డర్లు (కొనుగోలుదారులు) పోటీ పడ్డారు. బుధవారం నాడు బహిరంగ వేలంలో చదరపు గజం సగటు ధర సుమారు రూ.1.79 లక్షలు పలికిందని వివరించారు. ఈ విధంగా నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా హౌసింగ్ బోర్డ్ కు సుమారు రూ. 47.14 మేర ఆదాయం వచ్చిందని వైస్ ఛైర్మన్ విపి గౌతం వివరించారు.

# రోస్టర్ విధానాన్ని సవరించాలి



- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి డిమాండ్

**భవిష్యత్తు ప్రజా పాలన / హిమాయత్ నగర్ :** రాష్ట్రంలోని 30 లక్షల మాలల జీవితాలను నాశనం చేస్తున్న రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎస్సీ వర్గీకరణలోని గ్రూప్-3లో ఉన్న 26 ఉపకులాలకు 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు వచ్చేంతవరకు రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. బుధవారం హైదరాబాద్ లకిడికాపూల్‌లోని సామ్రాట్ కాంప్లెక్స్ అంబేద్కర్ రిసోర్స్ సెంటర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి విస్తృత స్థాయి సమావేశంలో జెఎసి చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్, వర్కింగ్ చైర్మన్ మంత్రి నరసింహయ్య, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జెఎసి చైర్మన్ బేర బాలకిషన్ మాట్లాడారు. నాలుగు నెలల్లో రోస్టర్ విధానాన్ని సవరించాలని కోరుతూ 119 నియోజకవర్గాలో పర్యటించి, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేస్తామన్నారు. డిసెంబర్లో లక్షల మంది మాలలతో 'చలో హైదరాబాద్ యుద్ధ భేరి నిర్వహిస్తామని తెలిపారు. ఏడో తారీఖు నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మాలలకు న్యాయం జరిగేలా మాల ప్రజాప్రతినిధులు గట్టిగా వాదనలు వినిపించాలని కోరారు. సమావేశంలో మాల విద్యార్థి జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు, ఓయూ ఏ ఎమ్ ఎస్ ఏ అధ్యక్షులు నామా సైదులు, పలు జిల్లాల నుంచి 500 మంది జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట ధ్వంసం

## ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**గుండాల సెప్టెంబర్ 02 యాదాద్రి జిల్లా భవిషత్ ప్రజా పాలన :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అమానుషం చోటుచేసుకుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ సబ్సిడీలు ఇస్తుంటే.. మరోవైపు కొందరు రైతుల కష్టాన్ని నిలువునా దహించి వేస్తున్నారు. అనంతారం గ్రామానికి చెందిన బాధిత రైతు, ప్రభుత్వం అందించిన సబ్సిడీని సద్వినియోగం చేసుకుంటూ తన పొలంలో ఎంతో శ్రమకోర్చి ఆయిల్ పామ్ తోటను సాగు చేశాడు. ఎంతో పెట్టుబడి పెట్టి, రాత్రింబవళ్లు కష్టపడి పిల్లల్లా కాపాడుకుంటూ వస్తున్న తోటపై ఓ గుర్తుతెలియని వ్యక్తి కక్షగట్టాడు. తోట రాత్రి సమయంలో తోటలోకి చొరబడిన సదరు గుర్తుతెలియని వ్యక్తి, పామాయిల్ చెట్లను దారుణంగా నరికివేసి ధ్వంసం చేశాడు. ఉదయం తోటలోకి వెళ్లిన రైతు.. నేలకూలిన చెట్లను చూసి గుండె పగిలేలా విలపించాడు. కళ్లముందే చేతికొచ్చే పంట నాశనమవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. దాదాపు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సబ్సిడీతో ఎదిగిన పంటను ఇలా నిర్దాక్షిణ్యంగా ధ్వంసం చేయడంపై స్థానిక రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బాధిత రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు. తోటను ధ్వంసం చేసింది ఎవరు? పాత కక్షలా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని వేగవంతం చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించడంతో పాటు, నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబం కన్నీళ్లతో వేడుకుంటోంది.



# కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వైఫల్యా పాలనపై

# అచ్చంపేటలో భారీ నిరసన ర్యాలీ






**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్:** బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు.. అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కదిలిన గులాబీ దండు.. రేవంత్ ఇచ్చిన మోసపూరిత హామీలతో రూపొందించిన 420 మీటర్ల ఫ్లెక్సీతో వినూత్న రీతిలో ర్యాలీ అడుగడుగున హర్షం వ్యక్తం చేస్తూ BRS నిరసనకు మద్దతు పలికిన అచ్చంపేట పట్టణ ప్రజలు వద్దురా నాయనా ఈ కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేస్తూ మార్మోగిన అచ్చంపేట మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విజయవంతంగా కొనసాగినా నిరసన ర్యాలీ.. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ భీమా గారు ,పోకల మనోహర్ గారు,నరసింహ గౌడ్ గారు వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్మిక నగర్‌లో పార్కు, ఆటస్థలం ప్రారంభం



- రూ.30 లక్షల వ్యయంతో అభివృద్ధి.. చిన్నారులకు మెరుగైన ఆట సౌకర్యాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కార్మిక నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కు, ఆటస్థల పరికరాలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు చిన్నారులు ఆటలు ఆడుకునేందుకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పార్కు, ఆటస్థల సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో స్థానికులు, చిన్నారులు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో మెరుగైన వసతులు కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు ఆండలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో 'ది ఎక్సోటిక్ షావర్మా' ప్రారంభం




**శంషాబాద్:** శంషాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ది ఎక్సోటిక్ షావర్మా'లిను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన ఈ షావర్మా కేంద్రం శంషాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండి, వినియోగదారుల ఆదరణ పొందాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, షాపు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.11 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం



- కృష్ణానగర్ 'ఏ' బ్లాక్‌లో పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్‌గూడ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ 'ఏ' బ్లాక్‌లో ఏళ్లుగా స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ చొరవతో రూ.11 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. దీర్ఘకాలంగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన నవీన్ యాదవ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిధులు మంజూరు చేయించారు. అనంతరం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. డ్రైనేజీ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యపై నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో కృష్ణానగర్ 'ఏ' బ్లాక్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం రవీంద్రనాథ్ వర్మ, మేనేజర్ శ్యామ్, సంబంధిత అధికారులు, సిబ్బంది, యూసఫ్‌గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంపత్, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే పరమావధిగా జీవించిన మహానేత వైఎస్సార్

- రాజన్నకు మరణం లేదు.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్**

**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు. వైద్య, ఇంజనీరింగ్ విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు చేరువ చేసి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన గొప్ప దార్శనికుడు వైఎస్సార్ అని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు అండగా నిలిచి వారి జీవితాల్లో



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేత డాక్టర్ వైఎస్సార్ అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న ప్రజా సంక్షేమ నిర్ణయాలు కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేసి వ్యవసాయ రంగానికి భరోసా నింపిన ప్రజా నాయకుడిగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజా అనుకూల విధానాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచివున్నాయని, ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.

# నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు





- రూ.2.91 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం.. ముగ్గురు అరెస్టు

**బాలాపూర్, సెప్టెంబర్ 2 (భవిషత్ ప్రజాపాలన ):** నకిలీ కరెన్సీ తయారు చేసి చలామణి చేస్తున్న ముఠాను కమిషనర్ టాస్క్‌ఫోర్స్ షంషాబాద్ జోన్ బృందం, బాలాపూర్ పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.2,91,100 విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. తెలంగాణలోని వడ్డిపట్ల, చింతల్‌తండాకు చెందిన రామావత్ రాము అలియాస్ మహమ్మద్ (36), రామావత్ మోతీలాల్ (35), రామావత్ గాంధీ (19) కలిసి నకిలీ నోట్ల తయారీకి పాల్పడుతున్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోల ద్వారా నకిలీ నోట్లు తయారు చేసే విధానాన్ని తెలుసుకున్న నిందితులు.. కలర్ ప్రింటర్, స్కానర్, బాండ్ పేపర్ తదితర సామగ్రిని సమకూర్చుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**రూ.500 నోట్లు 437**

నిందితుల నుంచి రూ.500 నోట్లు 437, రూ.100 నోట్లు 648, రూ.200 నోట్లు 39 స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ.2,91,100గా పోలీసులు తెలిపారు. నకిలీ నోట్ల తయారీకి వినియోగించిన ప్రింటర్, స్కానర్, లామినేటర్, పేపర్ కట్టర్, వాటర్‌మార్క్ పేపర్, గాంధీ బొమ్మలతో ముద్రించిన షీట్లు స్వాధీనం చేసుకున్నారు. మూడు స్మార్ట్‌ఫోన్లు, ఓ ద్విచక్రవాహనాన్ని కూడా సీజ్ చేశారు.

**వైన్‌షాపులు, మార్కెట్లే లక్ష్యం**

రాత్రి వేళల్లో వైన్‌షాపులు, కూరగాయల మార్కెట్లలో చిన్న మొత్తాల్లో నకిలీ నోట్లను




చలామణి చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

**మరో నిందితుడి కోసం గాలింపు**

ఈ వ్యవహారంలో మరో నిందితుడు సుధీర్ జాన్ చెలా అలియాస్ వంశీ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నకిలీ కరెన్సీ తయారీ, చలామణికి సంబంధించిన పూర్తి వివరాలను రాబట్టేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## 99 శాతం మంది పీలుస్తున్నది కాలుష్యపు గాలినే.. అధ్యయనంలో వెల్లడి..



వాయు కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతోంది. ముఖ్యంగా గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలు శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపడంతో పాటు క్యాన్సర్ ముప్పును కూడా పెంచుతున్నట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రపంచ జనాభాలో దాదాపు 99 శాతం మంది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన గాలి నాణ్యత ప్రమాణాలను మించిన కాలుష్యానికి గురవుతున్నట్లు పరిశోధకులు తెలిపారు. 2000 నుంచి 2020 మధ్య కాలంలో ప్రపంచంలోని 952 ప్రాంతాల్లో నమోదైన క్యాన్సర్ భారాన్ని, సాధారణ వాయు కాలుష్య కారకాలకు దీర్ఘకాలికంగా గురికావడంతో ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేశారు. మొత్తం 10.9 కోట్ల క్యాన్సర్ కేసులను పరిశీలించిన ఈ పరిశోధనలో పీఎం2.5 ప్రధాన పాత్ర పోషిస్తున్న కాలుష్య కారకంగా గుర్తించారు. ఈ అధ్యయన ఫలితాలు నేచర్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

**పెరిగిన క్యాన్సర్ ముప్పు..**

2.5 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం కలిగిన సూక్ష్మ కణాలను పీఎం2.5గా పిలుస్తారు. ఇవి చాలా చిన్నగా ఉండటంతో శ్వాస ద్వారా శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. అధ్యయనం ప్రకారం 2000–2020 మధ్య నమోదైన మొత్తం క్యాన్సర్ కేసుల్లో సుమారు 88.2 లక్షల కేసులకు పీఎం2.5 కాలుష్యం కారణమై ఉంటుందని అంచనా వేశారు. ప్రతి క్యూబిక్ మీటర్ గాలిలో పీఎం2.5 స్థాయి 10 మైక్రోగ్రాములు పెరిగినప్పుడు క్యాన్సర్ వచ్చే ప్రమాదం 17.9 శాతం పెరిగినట్లు అధ్యయనంలో గుర్తించారు. అదే స్థాయిలో పీఎం2.5కు గురికావడం వల్ల కిడ్నీ క్యాన్సర్ ప్రమాదం 17.9 శాతం, మూత్రాశయ క్యాన్సర్ ప్రమాదం 21.1 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. పీఎం2.5 ప్రభావం కేవలం శ్వాసకోశ వ్యవస్థకే పరిమితం కాదని పరిశోధకులు తెలిపారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైంది. డిసెంబర్ 7న పీడ దినాలు మొదలయ్యాయి. ప్రజాపాలన అని చెప్పి తొండి మాటలు, మొండి చేతులు

రాష్ట్రంలో శిఖండి పాలన నడుస్తోంది. వంద రోజుల గ్యారంటీలకు మంగళం పాడారు

వెయ్యి రోజులు ప్రజలను నిలువెత్తున ముంచారు. వెయ్యి రోజుల పాలన కాదు.. వెయ్యి రోజుల ప్రజా పీడన

తెలంగాణకు పట్టిన శనికి నేటితో వెయ్యిదినాలు అన్ని రంగాల్లో అట్టర్ ఫ్లాప్ అయిన ప్రభుత్వం ఇది. వంద రోజుల్లోనే స్వర్గం చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపారు. రేవంత్ భాషలో.. ఈ వెయ్యి రోజులు ఒక క్రిమినల్ వేస్ట్, కాంగ్రెస్ పాలన అబద్ధం, అరాచకం, అజ్ఞానం, అవినీతి, నాలుగు పడగలతో బుస కొడుతున్న అనుముల నాగుపాము పాలన



రైతన్నలను రాచి రంపాన పెడుతున్న రాక్షస పాలన, నిరుద్యోగులను నిండా ముంచిన నికృష్ణ పాలన ఇది. మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలన్నారు.. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అన్నారు.. నిన్న సెక్రటేరియట్ వేల మంది ఉద్యోగులు బయటికొచ్చి ఆందోళన చేశారు. ఇస్తవా.. చస్తవా.. అని సీఎంను బెదిరించే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ విఫల పాలనకు ఇంతకుమించిన నిదర్శనం ఏముంటుంది? ఉద్యోగులకు ఉత్త చేతులు చూపారు.. దళితులను దగా చేశారు. బహుజనులను మోసం చేసిన బడుద్దాయిల పాలన ఇది. మైనారిటీలకు ధోకా మాత్రమే మిగిలింది.. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూలుస్తున్నారు. అనుముల అనుయాయులు, పొంగులేటి అనుచరులు.. రాష్ట్రంలో భూములు కొల్లగొడుతున్నారు. 22-ఏ పేరిట కోట్లాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారు

ఆనాడు రేవంత్ గురువు తెలంగాణను నిషేధించాడు. ఈయనేమో తెలంగాణ కోటి ఎకరాల మాగాణను నిషేధించాడు. ఒక్కో ఎకరానికి 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు.. కమీషన్లు, పర్సంటేజీల అవినీతి అరాచక పాలన ఇది. వెయ్యి రోజుల పాలన సందర్భంగా ఏమైనా చెప్పుకుంటారేమో అని చూశాం.. కానీ ఢిల్లీ ముందు మోకరిల్లిన సిల్లీ పాలన ఇది. తమ స్వతంత్రాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టిన సామంతుల పాలన ఢిల్లీ ముందు మోకరిల్లిన సన్నాసుల పాలన, జలద్రోహం చేస్తున్న జలగల పాలన

ఆనాడు రేవంత్ రైతులకు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్నడు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక రైతులకు పంగనామం పెట్టారు. వ్యవసాయ కూలీలకు, విద్యార్థులకు, యువజనులకు పంగనామమే

మహిళలను కూడా మోసం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో ప్రతీ రంగంలో పతనమే సమాజంలోని ప్రతీ వర్గంలో ఆగ్రహం.. వెయ్యి రోజుల పాలనలో నాలుగున్నర లక్షల కోట్ల అప్పులు చేశారు. ఒక ఇటుక పెట్టలేదు, ఒక చెరువు కట్టలేదు, ఒక చెక్ డ్యాం కట్టలేదు

కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కటింగులు తప్ప వీళ్లు చేసిందేమీ లేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోతున్నాయి. లూటీలు, నేరాలు, ఘోరాలు, వెకిలి మాటలు, మకిలి చేతలు, ఢిల్లీకి మూటలు.. మంత్రివర్గంలో తన్నులు, కీచులాటలు ఎంగిలి విస్తర్ల కాడ కుక్కలు కొట్లాడుకున్నట్టు కొట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు తన్నుకుంటున్నారు. రైతులకు ఏం చెప్పారు? ఏం చేస్తున్నారు? 70 లక్షల రైతు కుటుంబాలను ఆగం చేశారు. రూ.50 వేల కోట్లు రుణమాఫీ చేస్తామన్నారు. 15 రోజులు తిరిగే సరికి రూ.41 వేల కోట్లకు తగ్గింది

కేబినెట్కు వచ్చే సరికి రూ.31 వేల కోట్లకు కుదించారు. బడ్జెట్ కాడికి వచ్చేసరికి రూ.26 వేల కోట్లకు కట్ చేశారు.

అమలు దగ్గరికి వచ్చేసరికి రూ.20 వేల కోట్లే అయ్యింది. రూ.50 వేల కోట్లు ఎక్కడ? రూ.20 వేల కోట్లు ఎక్కడ? రూ.20 వేల కోట్లతోనే రుణమాఫీ ముగించారు. మిత్తిగట్టిన రైతులకు కూడా టోపీ పెట్టారు. కేసీఆర్ చెప్పినట్టే.. మళ్లీ యూరియా కోసం చెప్పుల లైన్లు వచ్చాయి. లగచర్లలో హీర్యానాయక్ అనే రైతును సంకెళ్లు వేసి జైల్లో పెట్టారు. రైతన్నలు గుండె పగిలి వరిధాన్యాల కుప్పల మీదనే చనిపోయారు. తడిసిన ధాన్యంతో రైతన్నలు కన్నీళ్లు పెట్టుకున్నారు. భారతదేశంలోనే అన్నపూర్ణగా నిలిచిన తెలంగాణ మనది.. దేశానికే అన్నం పెట్టే స్థాయికి కేసీఆర్ నాయకత్వంలో ఎదిగింది. తేరుకున్న వ్యవసాయాన్ని మళ్లీ తెర్లుతెర్లు చేశారు. కాలర్ ఎగరేసుకుని బతికిన రైతన్నను మళ్లీ కాళ్లు మొక్కించే దుస్థితికి తెచ్చారు. అయ్యా యూరియా ఇయ్యండని అధికారుల కాళ్లు మొక్కే ఖర్మ పట్టింది.. నీళ్లన్నీ సముద్రంలోకి పోతున్నా సోయి రాలేదు. గోదావరి, కృష్ణా నీళ్లను కిందికి వదిలారు.. నీళ్లు అడిగితే రక్తం జల్లండని చెప్పిన రక్తపిశాచి రేవంత్ నీరు పారాల్సిన చోట నెత్తురు పారించే వాడు నేరగాడా? ముఖ్యమంత్రా? ఒక్క యూరియా బస్తా కోసం నరకం

కొనుగోలు కేంద్రాల్లో నెలలపాటు పడిగాపులు దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి మమ్మల్ని నర్సంపేట తీసుకెళ్లారు.. మక్క రైతుల కష్టాలను దగ్గరుండి చూపెట్టారు

రైతులు తమ బాధ చెప్తుంటే చలించిపోయినం వెయ్యి రోజుల్లో వెయ్యి పైచిలుకు అన్నదాతల ఆత్మహత్యలు, ఇదే కాంగ్రెసోళ్లు సాధించిన అతిపెద్ద విజయం, కరెంటు, యూరియా, నీళు ఇవ్వక రైతుల ఆత్మహత్యలు, బోనస్ అని బోగస్ చేశారు. కేసీఆర్ పాలనలో రైతుబీమా అందించినం, రైతు కుటుంబానికి రూ.5 లక్షల బీమా ఇచ్చి ధీమా అందించినం ఇవాళ ధీమా లేదు.. బీమా లేదు.. రైతుబీమాను చిదిమేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుబంధు ఎగవేత, రుణమాఫీ సగానికి సగం కోత రైతుబీమా రద్దు.. బోనస్ పచ్చి బోగస్ రైతుబంధు బంద్ అయింది.. రాహుల్ బందు చాల్ అయింది

టకీటకీమని రైతులకు రైతుబంధు పడుతలేదు కానీ ఢిల్లీకి మాత్రం మూటలు బ్రహ్మాండంగా పోతున్నాయి.. అన్నదాత జేబులు కొట్టి.. రాహుల్ గాంధీ జేబులు నింపుతున్నడు.. తన తల తెగిపడినా మోటర్లకు మీటర్లు పెట్టనివ్వనని కేసీఆర్ తేల్చిచెప్పారు.. రూ.30 వేల కోట్లు ఇవ్వకున్నా మీటర్లు మాత్రం పెట్టనివ్వలేదు

ఇప్పుడు మోటర్లకు మీటర్లు పెట్టడానికే రైతు డిస్కం పేరిట కుట్ర, రైతును శాశ్వతంగా చిదిమేసే ప్రయత్నం జరుగుతోంది. కాళేశ్వరం మీద కక్ష, రైతన్నకు శిక్ష, నీళ్లున్నా ఎత్తిపోయడం లేదు.. రూ.200 కోట్లు మిస్ వరల్డ్ పోటీలకు పెట్టారు.. మెస్సీ ఫుట్ బాల్ ఆటకు రూ.100 కోట్లు పెట్టారు. అందులో 5 శాతం ఖర్చు పెట్టినా కాఫర్ డ్యాం కట్టేవారు. నీళ్లు ఎత్తిపోయాలని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్తే.. బెల్ట్ ట్రీట్మెంట్ ఇస్తానని రేవంత్ అన్నడు. చర్లపల్లి జైల్లో వేస్తానని బెదిరించాడు.. శ్యాంప్రసాద్ రెడ్డి లాంటి ఉద్యమ బిడ్డను అవమానించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే నానా యాగీ చేశారు.. మూడు చెక్ డ్యాంలను పేల్చివేసిన విధ్వంస ప్రభుత్వం ఇది. పెద్ద వాగు ప్రాజెక్టు రెండుసార్లు కొట్టుకుపోయింది. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. రూ.100 కోట్ల నష్టం, ఎస్ఎల్బీసీ టన్నెల్ నేటికీ మృతదేహాలు తీయలేని దుస్థితి వట్టెం పంప్ హౌస్ మునిగింది.. చెక్ డ్యాములు పటాకుల్లా పేలుతున్నాయి మీ అవినీతి రాజ్యానికి ఇంతకంటే సాక్ష్యం ఏంటి?

చెక్ డ్యాంలు పేలిపోతుంటే ఎన్డీఎస్ఏ, బీజేపీ ఎక్కడ ఉన్నాయి? నీకు బేసిన్లు తెల్వదు, ట్రిబ్యునళ్లు తెల్వదు, సబ్జెక్టు లేదు. బూతులు తప్ప తెలుగు కూడా సక్కగ రాదు. ఈపాటి అందానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాలని రేవంత్ అంటున్నడు.. ఈ మాటలు వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాలా? రేవంత్కు తెలిసింది చెంచాగిరీ ఒక్కటే, చంద్రబాబుకు చెంచాగిరీ చేయడంలో నంబర్ వన్, గురువు గారి గురుదక్షిణ కోసం గోదావరి, కృష్ణా నీళ్ల సంతర్పణ బనకచర్ల పేరిట మన నీళ్లు దోపిడీ ఏడు తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని..

జీఆర్ఎంబీలో ఎజెండా పెట్టారు. కనీసం నిలదీయలేని చంద్రబాబు చెంచా ఈ ముఖ్యమంత్రి సాగునీటి రంగంలో మాకు సలహాదారు ఆర్.విద్యాసాగర్ రావు, నీళ్లు - నిజాలు పుస్తక రచయిత, సమగ్ర అవగాహన ఉన్న నిపుణుడు.. ఆర్. విద్యాసాగర్ రావు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, సీడబ్ల్యూసీ మెంబర్

మరి మీ నీటిపారుదల శాఖ సలహాదారు ఎవరు? చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐఏఎస్ అధికారి మీ సలహాదారు

తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉత్తరాలు రాసిండు. తెలంగాణ బద్ధ వ్యతిరేకి ఆదిత్యానాద్ దాస్ మీ సలహాదారా? జలద్రోహం చేస్తే ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం జలసాధనను ముట్టడిస్తామని మేం వార్నింగ్ ఇస్తే జీఆర్ఎంబీ మీటింగ్ వాయిదా వేశారు.. గోదావరి, కృష్ణలో ఒక్క నీటి బొట్టు ద్రోహం జరిగినా వదలం

అదే జలాల్లో మిమ్మల్ని ఉప్పుపాతర వేస్తం, రాహుల్ గాంధీని పట్టుకొచ్చి నిరుద్యోగులకు అబద్ధాలు చెప్పించారు

నమ్మి ఓట్లేసిన నిరుద్యోగులను నయవంచన చేశారు.. జెన్జీలతో రాహుల్ గాంధీ ఢిల్లీలో పోజులు కొడుతున్నడు. మరి ఇక్కడ ఏం జరుగుతుందో తెలుసా రాహుల్?

నీ సీల్డ్ కవర్ ముఖ్యమంత్రి ఏం చేస్తున్నడో గమనించావా? ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగాలని, బాయిలో దూకాలని అంటున్నడు

నోటిఫికేషన్లు అడిగితే తలకుమాసినోళ్లు అని బూతులు తిట్టాడు. జాబ్ క్యాలెండర్ అడిగితే లాఠీలతో రక్తాలు కారేట్టు కొట్టించాడు

అశోక్ నగర్, చిక్కడపల్లి, దిల్ సుఖ్ నగర్లో నిరుద్యోగులపై లాఠీఛార్జు

జాబులు నింపమని అడిగితే.. జేబులు నింపుకునే పనిలో బిజీగా ఉన్నారు.

అసెంబ్లీలో జాబ్ లెస్ క్యాలెండర్ చేతిలో పెట్టారు. సెప్టెంబర్ 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఉతికి ఆరేస్తాం

తెలంగాణ యువత పక్షాన పోరాడుతాం

2 లక్షల ఉద్యోగాల సంగతి ఏమైందని అసెంబ్లీలో నిలదీస్తం రూ.4 వేల నిరుద్యోగ భృతి ఏమైంది? నువ్వు చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ చచ్చాయ్ రాహుల్?

దండాలు పెట్టి ఓట్లు వేయించిన నిరుద్యోగులే మీకు పిండాలు పెడతరు. విద్యా శాఖ మంత్రికి విద్యార్థుల సమస్యలపై అవగాహన లేదు. ముఖ్యమంత్రికి చదువు రాదు, సంస్కారం లేదు

వెయ్యి రోజుల్లో వెయ్యి గురుకులాలను నాశనం చేశారు. విద్యార్థులకు తిండి పెట్టే దిక్కులేదు

విషాహారం పెట్టి లేత పిల్లల ప్రాణాలు తీస్తున్నారు. 150 మంది గురుకుల విద్యార్థుల ఉసురు తీశారు. 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదించే కుట్ర, యూనివర్సిటీ భూములు గుంజుకునే కుట్రలు, హెచ్సీయూ భూములు లాక్కుంటే..కోర్టు మొట్టికాయలు వేసింది. 400 ఎకరాలు తాకట్టు పెట్టి.. రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు ఈడీ విచారణ చేయాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ రిపోర్టు ఇచ్చింది

దొంగ దీక్షలు నటిస్న్నిన్న బీజేపీ నాయకుల ఎందుకు స్పందించరు? చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ కమిటీ రిపోర్టు మీద విచారణ చేయించండి.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడం లేదు

రూ.20 వేల కోట్ల బకాయిలను బీఆర్ఎస్ రాగానే చెల్లించింది.. రూ.12 వేల కోట్ల బకాయిలను ఈ ప్రభుత్వం ఇవ్వట్లేదు

ఫీజులు అడిగిన కాలేజీలపై విజిలెన్స్ దాడులు జీవో 97తో పాలిటెక్నిల్ విద్యార్థుల పొట్టగొడుతున్నాడు

అట్టర్ ఫ్లాప్ స్కిల్ యూనివర్సిటీకి, పాలిటెక్నిక్కు ముడిపెడుతున్నడు. జీవో 97 రద్దు చేసే వరకు ప్రభుత్వాన్ని వదలం వైఎస్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని మేం కొనసాగించినం కాంగ్రెస్ పెట్టిన పథకాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రే ఊడగొట్టిండు

అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ లేదు... ఉన్నది లుచ్ఛా కాంగ్రెసే రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఒక్కరికైనా అందిందా? లూటీలు తప్ప స్కూటీలు లేవు.. ఇంజనీరింగ్ విద్యార్థులు క్రిమినల్ వేస్ట్ అంటున్నడు..

వారికి అప్లికేషన్లు రాయరాదని వాగుతున్నడు ఒక్క తెల్ల కాగితం మీద పొల్లుపోకుండా ఒక్క అక్షరం రాయి చూద్దాం. అక్షర దోషాలు, వ్యాకరణ దోషాలు లేకుండా నీకు ఇష్టమున్నది రాయి, నీకు ఇష్టమున్న భాషలో రాయి.. సక్కగ రాస్తే మేం రాజీనామా చేస్తం. జెన్ జీతో పెట్టుకుంటే మోడీకే ముచ్చెమటలు పట్టినయి నీలాంటి కేడీకి ఈజీగా భరతం పడతరు

మహిళా లోకానికి మహా మోసం జరిగింది. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామన్నరు. ఉన్న లక్ష రూపాయలకే మంగళం పాడే పరిస్థితి, కల్యాణలక్ష్మి మీద కేసు వేయించిందే కాంగ్రెస్ పార్టీ కౌంటర్ వేయకుండా జాప్యం చేసిందే ప్రభుత్వం

తులం బంగారం అడుగుతారన్న భయంతో కేసు, కేసీఆర్ ప్రభుత్వంలో నిరాటంకంగా కల్యాణలక్ష్మి నడిచింది. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయండి చాలు 1 కోటీ 67 లక్షల మంది ఎదురు చూస్తున్నరు

నెలకు రూ.2500 ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నరు. ఒక్కో ఆడబిడ్డకు రూ.80 వేలు బాకీ పడ్డారు. 1.67 కోట్ల మంది ఆడబిడ్డల ఖాతాలో డబ్బులు వేయ్

జీతం పెంచమని అడిగితే అంగన్ వాడీలపై దాడులు, రెండు నెలల పాటు రూ.2 వేల పెన్షన్ ఎగ్గొట్టారు. రూ.4 వేల పెన్షన్ ఎప్పుడు ఇస్తారని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నరు. పథకాలకు డబ్బుల్లేవు అంటున్నాడు. బోధి ప్యాలెస్లో కూర్చున్న కబోదికి అభాగ్యుల ఆర్తనాదాలు వినబడవా?

మూడున్నర లక్షల పాత పెన్షన్లు కోత పెట్టారు సబ్బండ వర్గాలు సంక్షోభంలో ఉన్నాయి. 51 శాతం ఉన్న బీసీలను 5 శాతం మేర కుదించారు. కామారెడ్డి డిక్లరేషన్ కాకెత్తుకుపోయింది.

లక్ష కోట్లు అని లక్ష పోట్లు పొడిచిండు. బీసీ కార్పొరేషన్కు ఇచ్చింది రూ.74 కోట్లు మాత్రమే ఎంబీసీ కార్పొరేషన్కు ఇచ్చింది రూ.99 లక్షలు మాత్రమే.

## పెరుగుతున్న డెంగ్యూ కేసులు

### ఆల్కాపూర్ టౌన్‌షిప్, ఇబ్రహీంబాగ్ చెరువు పరిసరాల్లో దోమల బెడద

**హైదరాబాద్:** నర్సింగి సర్కిల్-45 పరిధిలో డెంగ్యూ కేసులు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆల్కాపూర్ టౌన్షిప్, ఇబ్రహీంబాగ్ చెరువు మరియు పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న దోమల బెడదపై పలువురు నివాసితులు ఫిర్యాదులు చేశారు. నివాసితుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ది సిటిజన్స్ కౌన్సిల్లి ఈ విషయాన్ని సెరిలింగంపల్లి జోనల్ కమిషనర్ (జ)లి దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే లిఅసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.ఎస్. రవి (ూమీూ)లికు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఫాగింగ్, యాంటీ-లార్వా మందుల పిచికారీతో పాటు పాండెన్‌వాగు నాలాలో నిల్వ ఉన్న నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి దోమల నియంత్రణ చర్యలు చేపట్టారు. ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మహమ్మద్లి అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. అదే సమయంలో, లిఇబ్రహీంబాగ్ చెరువు పరిసరాల్లోని పలు కాలనీలు, మణికొండ ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, దోమల నియంత్రణ చర్యలను ఒకసారి మాత్రమే కాకుండా తరచుగా, నిరంతరంగా చేపట్టాలని అధికారులను సిటిజన్స్ కౌన్సిల్ కోరింది. ప్రత్యేకంగా లిమణికొండ, నెక్నాంపూర్ మరియు ఇబ్రహీంబాగ్ చెరువు పరిసర ప్రాంతాల్లో తరచూ ఫాగింగ్ నిర్వహించడంతో పాటు యాంటీ-లార్వా చర్యలు, నిల్వ నీటి తొలగింపు మరియు పారిశుధ్య చర్యలను నిరంతరం చేపట్టాలనిలి కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. డెంగ్యూ వ్యాప్తిని అరికట్టేందుకు వ్యాధి




వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తు నివారణ చర్యలను నిరంతరం కొనసాగించడం అత్యంత అవసరం.

## వైఎస్సార్‌కు కాంగ్రెస్ నేతల ఘన నివాళి

- తీజ్ పండుగకు ఇంద్రశోభన్‌కు ఆహ్వానం
- సేవాలాల్‌నగర్ తండాలో ఘనంగా నిర్వహించనున్న తీజ్ వేడుకలు

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.

**వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ





వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదల సంక్షేమం తదితర రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని గుర్తుచేశారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**తీజ్ పండుగకు ఇంద్రశోభన్‌కు ఆహ్వానం**

అనంతరం హైదరాబాద్ కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ వెనుక ఉన్న సేవాలాల్‌నగర్ తండాలో ఈ నెల 4న నిర్వహించనున్న తీజ్ పండుగ ఏర్పాట్లపై నాయకులు దృష్టి సారించారు. తండాలో ఘనంగా నిర్వహించనున్న తీజ్ పండుగకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇంద్రశోభన్‌ను హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే తీజ్ పండుగకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, యువతులు, మహిళలు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవడం ద్వారా తమ సంస్కృతిని భావితరాలకు అందించవచ్చని నాయకులు పేర్కొన్నారు. పండుగకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**కాంగ్రెస్ నాయకుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బాణావత్ శంకర్ నాయక్, లస్కర్ నాయక్, మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం తీజ్ పండుగ ఆహ్వాన పత్రిక, కరపత్రం విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బంజారాల అర్చకులకు గౌరవ వేతనం చెల్లించాలి



- జగదాంబ సేవాలాల్ పీఠాధిపతి శంకర్ భవాలాల్ మహారాజ్

**భవిష్యత్తు ప్రజాపాలన / రవీంద్ర భారతి :** రాష్ట్రంలో బంజారా ఆరాధ్య దైవ ఆలయాలను గుర్తించి, ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బంజారా అర్చకుల సంఘం రాష్ట్ర కోశాధికారి, జగదాంబ సేవాలాల్ పీఠాధిపతి శంకర్ భవాలాల్ మహారాజ్ కోరారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ బంజారా అర్చకుల ఆత్మీయ సమ్మేళనం లో ఆయన మాట్లాడారు. బంజారా ఆలయాల్లో పూజలు చేసే అర్చకులకు నెలకు రూ. 35 వేల చొప్పున గౌరవ వేతనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 12% ఉన్న బంజారాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. బంజారా ఆలయాల అభివృద్ధికి రూ. 15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్చకులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వందలాదిమంది బంజారా అర్చకులు పాల్గొన్నారు.

## ఈనెల 4న జ్ఞాన సరస్వతి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు...



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా కేంద్రం సమీపం లోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 4న ఉదయం 10 గంటలకు శ్రావణమాసం నాలుగోవ శుక్రవారం అష్టమి రోజు మహిళలచే సామూహిక శ్రీవరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు విశ్వనాథం,ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు.సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వేద మూర్తులైన బ్రాహ్మణులచే శుక్రవారం నాడు ఉదయము 10 గంటల నుండి శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం పాల్గొన్న భక్తులకు మరియు దర్శించిన భక్తులందరికీ సామూహిక అన్న ప్రసాద పంపిణీ ఉన్నట్లు తెలిపారు.వ్రతాలలో పాల్గొనే మహిళలు తమ వెంట పూజా సామాగ్రిని ఇంటి నుండి తెచ్చుకోవాలని సూచించారు.భక్తులు మరిన్ని వివరాలకు ఆలయ కోశాధికారి దొడ్ల ఇందుమతిని 9440194513, 9441303182లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన

### బిక్షపతి యాదవ్‌తో పాటు రవి కుమార్ యాదవ్

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి,శేరిలింగంపల్లి:** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్( ఐపీఎస్)ని బుధవారం వారి కార్యాలయంలో పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ తో పాటు బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.



# "మీ భూమి - మీ హక్కు"కార్యక్రమంలో భాగంగా

## ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన

**కొడుమూర్ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కోడుమూరు మండలం ఎర్రదొడ్డి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి పాల్గొని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల భూములకు చట్టబద్ధమైన హక్కు, భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.గతంలో వైసిపి ప్రభుత్వం జగన్ పాసు పుస్తకంలో తన బొమ్మను ముద్రించి రైతుల ను మోసం చేశారన్నారు.

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.**

ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల ప్రభుత్వ అధికారులు, అగ్రికల్చరల్ అధికారులు, కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామ కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.







# ఎంపీ వద్దిరాజు పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన యాత్రలో

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్ 2 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన యాత్రలో పాల్గొన్నారు.మహారాష్ట్రలోని రాయ్ గఢ్ జిల్లా ఉరాన్ లో శుక్రవారం ప్రారంభమైన స్థాయీ సంఘం అధ్యయన యాత్ర ఈనెల 27వతేదీ వరకు కొనసాగుతుంది.స్థాయీ సంఘం సభ్యులు యాత్ర మొదటి రోజున చమురు, సహజవాయువు సంస్థ (ఓఎన్జీసీ)కు చెందిన ఉరాన్ ప్లాంటును సందర్శించారు.ఈ సందర్భంగా సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన " ప్రపంచ భౌగోళిక-రాజకీయ పరిస్థితులు-పెట్రోలియం రంగంపై దాని ప్రభావం"అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ తన అభిప్రాయాలు వెల్లడించారు.





# వృద్ధాశ్రమంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- **జనసేన ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకుల పంపిణీ**
- **సమాజ సేవే జనసేన ఆశయం: సర్పంచ్ అభ్యర్థి కొర్ర సింధు నాయక్**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర సింధు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాశ్రమ వాసుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొర్ర సింధు నాయక్ మాట్లాడుతూ.. "పవన్ కళ్యాణ్ ఆశయాలు, సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధతే జనసేన నాయకులు, కార్యకర్తలకు మార్గదర్శకం. ప్రజల మధ్య ఉండటం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, వృద్ధులను గౌరవించడం జనసేన సేవా స్ఫూర్తిలో భాగం" అని అన్నారు. "పుట్టినరోజు వేడుకలకు నిజమైన అర్థం సమాజానికి సేవ చేయడంలోనే ఉంది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, పేదలు, వృద్ధుల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడమే జనసేన లక్ష్యం" అని ఆమె పేర్కొన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ పేదలు, వృద్ధులు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తుందని తెలిపారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని కొర్ర సింధు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్, జనసేన పార్టీ నాయకులు ఒంటెద్దు మహేష్, నల్లవెల్లి శ్రీనివాస్, కాటేపాక నవీన్, సిరిసినగండ్ల గిరి, కొత్త గొల్ల నరేష్, శివ గిరి మహేష్, ఉదయ నాయక్, వృద్ధాశ్రమం ఇన్‌చార్జ్ జానకి తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- **హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు**
- **బాలాపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాలాపూర్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, మండలాల వారీగా ఆరు గ్యారెంటీల అమలుపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మహేశ్వరం నియోజక వర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బాలాపూర్ మండలంలో చేపట్టిన నిరసనకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ సమీపం నుంచి బాలాపూర్ మండల కార్యాలయం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు.ర్యాలీతో బాలాపూర్ ప్రధాన రహదారిపై సందడి నెలకొంది.

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "ఎన్నికల సమయంలో ప్రజలకు అరిచేతిలో స్వర్గం చూపించి ఓట్లు దండుకున్నారు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మాత్రం మరిచిపోయారు. ప్రజలు నమ్మి ఇచ్చిన ఓటుకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏకంగా 420 హామీలు ఇచ్చిందని, అయితే వాటిలో చాలా హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

**ప్రజల తరపున ఉద్యమం కొనసాగిస్తాం**

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని కౌశిక్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ప్రజల ఓటుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజల సమస్యలను విస్మరిస్తే చూస్తూ ఊరుకోం. ప్రజల హక్కులు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం..ప్రజల పక్షాన మా ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం" అని కౌశిక్ రెడ్డి అన్నారు.

**భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు**

ఈ నిరసన ర్యాలీలో మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ హామీల అమలుపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీపడదని నాయకులు స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తామని, అవసరమైతే ప్రజలను భాగస్వాములను చేస్తూ మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు.




# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు

- **ప్రాచ్య లిఖిత గ్రంథాలయ సందర్శన**

**ఉప్పల్,సెప్టెంబర్2(భవిష్యత్ ప్రజాపాలన):** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయము, పరిశోధనాలయంను ఈ రోజు ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు సందర్శించారు. సందర్శనని ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ ప్రారంభించగా, తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. ఈ సందర్శనలో సంస్థ పూర్వ సంచాలకులు డాక్టర్ పాలెపు సుబ్బారావు,అదనపు సంచాలకులు, సంస్కృత పరిశోధకులు టి. అరుణ,తెలుగు పరిశోధకులు ఎం వాసంతి ,మెట్టు వెంకట నారాయణ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్రాతప్రతులపై అవగాహన సదస్సు మరియు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆయన 18 రకాల ప్రాచీన వ్రాతప్రతులపై (తాళపత్రాలు, పేపర్ పత్రాలు) పూర్తి సమాచారాన్ని పిపిటి ద్వారా అందిస్తూ, వాటి చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. వ్రాతప్రతులు ఉర్దూ, అరబిక్, పర్షియన్, సంస్కృతం, తెలుగు వంటి విభాగాలకు చెందినవని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, ఈ గ్రంథాలయం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వ్రాతప్రతుల సంరక్షణ, డిజిటలైజేషన్, పరిశోధనలకు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు పరిచయం చేశారు. "ప్రాచీన వ్రాతప్రతులు -మన సాంస్కృతిక వారసత్వానికీ, చరిత్రకీ, భాషా వైవిధ్యానికీ సజీవ, శాశ్వత సాక్ష్యాలు అని తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు ప్రాచీన వ్రాతప్రతుల రూపకల్పన, వాటి భౌతిక స్వరూపం, భాషా వైవిధ్యం, చారిత్రక నేపథ్యం వంటి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ "విద్యార్థుల ఆసక్తిని ప్రశంసిస్తూ, ఇలాంటి సాంస్కృతిక సందర్శనలు విద్యార్థులలో చరిత్ర పట్ల అవగాహనని పెంపొందిస్తాయని, పరిశోధన దృక్పథంను బలపరుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల జిజ్ఞాస పుస్తకపఠనంతో మాత్రమే కాదు, సందర్శన అనుభవాల ద్వారా కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రాచ్య లిఖిత గ్రంథాలయ సందర్శన విద్యార్థులకు ఒక అరుదైన అవకాశమనీ, ఈ భవిష్యత్తు తరాలకు మన ఘనమైన వారసత్వ సంపదని అందించడం,దీనిని కాపాడటం మనందరి బాధ్యత"అన్నారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ సందర్శన తమకు సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంచిందని పేర్కొన్నారు. మానవల్లి రామకృష్ణ, విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి ప్రభాకరశాస్త్రి, చిలుకూరి నారాయణరావు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, దివాకర్ల తిరుపతి శాస్త్రి, బండారు తమ్మయ్య, వేదం వెంకటరాయ శాస్త్రి, చిలుకూరి వీరభద్రరావు, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, సిపి బ్రౌన్ దొర, మదనాపంతుల సత్యనారాయణ శర్మ మొదలగు సుప్రసిద్ధ తెలుగు గ్రంథ పరిష్కర్తలు, పరిశోధకుల గురించి తెలుసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. సిహెచ్ సత్యనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత,పి.విజయ్ కుమార్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.






# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

- **420 హామీల అమలుపై ప్రశ్నించిన బీఆర్ఎస్.. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్**

**భవిష్యత్ ప్రజాపాలన, శంకర్‌పల్లి, సెప్టెంబర్ 2, చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఇందిరారెడ్డి ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలపై ఆందోళన చేపట్టారు. అలాగే 'ఇంటింటికీ బీఆర్ఎస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం నెరవేరలేదని ఆరోపించారు. హామీలను అమలు చేసే వరకు ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు గోవర్ధన్‌రెడ్డి, చిన్న నర్సింలు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మన్నె లింగం ముదిరాజ్,సీనియర్ నాయకులు వాసుదేవ్‌కన్న, మాణిక్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి విజయ్‌కుమార్, అశోక్ గౌడ్, సయ్యద్ ఫయీం,యువజన నాయకుడు శేరి గూడెం ఇంద్రసేనారెడ్డి, సర్పంచులు రాఘవేందర్‌రెడ్డి, ఎరుకుల శేఖర్, మహేందర్‌రెడ్డి, ప్రస్తుత కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్, మాజీ సర్పంచులు బిసోళ్ల శ్రీధర్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బద్దం సురేందర్‌రెడ్డి, అడ్వకేట్ ఉపేందర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ యువజన, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పులిజాల సత్తయ్యను పరామర్శించిన సర్పంచ్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు :** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పులిజాల సత్తయ్యను పరామర్శించిన సర్పంచ్ మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల సత్తయ్య గారు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని లైఫ్ కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ నాయక్ గారు నేడు హాస్పిటల్‌కు వెళ్లి పులిజాల సత్తయ్య గారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- **బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**
- **ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల సహకారం.. భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మాణానికి చేయూత**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా :** కల్వకుర్తి పట్టణంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని



పోచమ్మ తల్లిని ప్రార్థించారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**భక్తుల సౌకర్యానికి రూ.5 లక్షల చేయూత**

ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద రేకుల షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహకారాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అందించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజలను, కుటుంబాలను, సమాజాన్ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చే పవిత్ర ప్రదేశాలని అన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు సహకారం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. "అమ్మవారి సన్నిధికి వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యం కల్పించడమే నిజమైన సేవ. ప్రజల విశ్వాసానికి నిలయాలైన ఆలయాల అభివృద్ధికి అందించే ప్రతి చేయూత అమ్మవారి సేవగానే భావిస్తాను. కల్వకుర్తి ప్రజల సుఖసంతోషాలే నా ఆకాంక్ష.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలి" అని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.

**సేవలోనే సంతృప్తి**

భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న రేకుల షెడ్ భవిష్యత్‌లో ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ సహకారం అందించామని, ఆలయాల అభివృద్ధికి తనవంతు తోడ్పాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. "మనస్ఫూర్తిగా చేసే సేవకు ప్రతిఫలం ఆశించాల్సిన అవసరం లేదు.. ప్రజల ముఖాల్లో కనిపించే ఆనందమే సేవకు నిజమైన గుర్తింపు" అని ఆయన పేర్కొన్నారు.

**ఈధమ్మ మాంధాత ఆలయంలోనూ పూజలు**

అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ఈధమ్మ మాంధాత బోనాల ఉత్సవాల్లో కూడా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.

**సేవా భావాన్ని అభినందించిన ఆలయ కమిటీ**

ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల సహకారం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవా భావాన్ని ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందించారు. భక్తుల సౌకర్యం కోసం రేకుల షెడ్ నిర్మాణానికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. "ఆలయ అభివృద్ధికి ముందుకొచ్చే దాతల సహకారం భక్తులకు చిరకాలం ఉపయోగపడుతుంది. ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూత అందిస్తున్న రాఘవేందర్‌రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలు భక్తుల కోలాహలం, అమ్మవారి నామస్మరణల మధ్య ఘనంగా కొనసాగాయి.

# రైతు సమస్యలపై కందుకూరులో బీఆర్ఎస్ రైతు సదస్సు

- **హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నిరసన**
- **కందుకూరు చౌరస్తా నుంచి ఎంఆర్ఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**
- **రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి**

**పి. సబితా ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా :** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలో గురువారం రైతు సదస్సు నిర్వహించనున్నారు. మహేశ్వరం పార్టీ ఇన్చార్జి అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్ కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి హాజరుకానున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు కందుకూరు చౌరస్తాలో రైతు సదస్సు ప్రారంభం కానుంది. అనంతరం కందుకూరు చౌరస్తా నుంచి మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. రైతుల సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు తమ గళాన్ని వినిపించనున్నారు.

**"రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.. హామీలు అమలు చేయాల్సిందే"**

రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేయనున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతాంగానికి న్యాయం జరిగే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో రైతు సదస్సు, ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహేశ్వరం, కందుకూరు మండలాల పరిధిలోని రైతులు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి. సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

**రైతాంగం తరలిరావాలి**

కందుకూరు చౌరస్తాకు ఉదయం 10 గంటలలోపు రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు చేరుకోవాలని సూచించారు. రైతు సదస్సు అనంతరం జరిగే ర్యాలీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ ఎంపీటీసీలు, డైరెక్టర్లు, అనుబంధ సంస్థల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించాలి

- **ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా పోరాడాలి**

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్**




**హైదరాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదును నిరసిస్తూ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎం.జి. రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దివంగత



ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడి పై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమ న్నారు. ప్రజల తరఫున గొంతుకగా నిలుస్తున్న రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే హల్ద్వానీ పర్యటన అనంతరం చోటుచేసుకున్న ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ వెనక్కి తగ్గదని, ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ దీపక్ జాన్, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంధ బాలికలతో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- **సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయం**
- **అంధ బాలికలతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన జనసేన నేత ఎన్. సీతారాం నాయక్**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని యాకుత్‌పురా జనసేన పార్టీ ఇంచార్జ్ ఎన్. సీతారాం నాయక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ అంధ బాలికల ప్రాథమిక పాఠశాలలో బుధవారం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అంధ బాలికలతో కలిసి ఎన్. సీతారాం నాయక్ కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేసి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. బాలికలతో కొద్దిసేపు ముచ్చటిస్తూ వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

**"సంబరాలకే పరిమితం కాకుండా సేవ చేయడమే నిజమైన వేడుక"**

పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఎన్. సీతారాం నాయక్ అన్నారు. "జన్మదిన వేడుకలు కేవలం కేక్ కట్ చేయడం, సంబరాలు చేసుకోవడంతో ముగియకూడదు. సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలిచి, వారి ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడమే నిజమైన వేడుక. అంధ బాలికలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పవన్ కళ్యాణ్ ప్రజాసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాం" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, సామాజిక బాధ్యత, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం పట్ల చూపుతున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని సీతారాం నాయక్ అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం అందించడం జనసేన కార్యకర్తల బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

**ప్రజాసేవే పవన్ కళ్యాణ్‌కు ఇచ్చే ఘనమైన కానుక**

పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలకు మరింత అర్థాన్ని తీసుకురావాలని సీతారాం నాయక్ అన్నారు. విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారితో కలిసి కేక్ కట్ చేయడం ద్వారా చిన్నారుల్లో ఆనందాన్ని నింపడం సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని సీతారాం నాయక్ ఆకాంక్షించారు. ప్రజా సేవలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. అంధ బాలికలతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన సందర్భంగా పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. విద్యార్థినులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్



- **హుజూరాబాద్‌లో భారీ నిరసన..**
- **420 హామీలు-420 ఫిట్లు' ఫ్లెక్సీతో ఆందోళన**
- **ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలు వెంటనే చెల్లించాలి**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

**హుజూరాబాద్, సెప్టెంబరు 2 (భవిష్యత్ ప్రజాపాలన):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నేతృత్వంలో



చేపట్టిన ఆందోళనకు సుమారు మూడు వేల మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. '420 హామీలు-420 ఫిట్లు' పేరుతో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. అనంతరం 'కాంగ్రెస్ బాకీ కార్డు'లిలను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.

**ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. 'వచ్చే నెల.. 100 రోజుల్లో' అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మాట తప్పిందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు.

**ప్రభుత్వ బాకీలు చెల్లించాలి**

కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంతో పాటు ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు జరిగే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి



తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్‌రావు, పోల్నేని సత్యనారాయణరావు, నైనేని తిరుపతిరావు, పింగిలి రమేష్‌తో పాటు వివిధ మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, హుజూరాబాద్, జమ్మికుంట మండలాలతో పాటు హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# వ్యవసాయ రంగానికి వైఎస్సార్, స్వామినాథన్ అందించిన సేవలు చిరస్మరణీయం




**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్2 :** రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువచ్చిన ఇద్దరు మహనీయులు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. న్యూఢిల్లీలో కేవీపీ వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి శాస్త్ర సాంకేతిక ఫలాలను డాక్టర్ స్వామినాథన్ అందిస్తే... రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందనే భరోసాను డాక్టర్ వైఎస్ఆర్ కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఒకప్పుడు ఆకలి చావులతో అలమటించిన దేశాన్ని హరిత విప్లవంతో ఆహార భద్రత వైపు నడిపించిన ఘనత నాటి ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ దృఢ సంకల్పానికి, ఎం.ఎస్. స్వామినాథన్ లాంటి శాస్త్రవేత్తల కృషికి దక్కుతుందన్నారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్సార్... వ్యవసాయం అంటే కేవలం పంట మాత్రమే కాదని, ఆ పంటను పండించే రైతు కుటుంబం అని గట్టిగా నమ్మారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు, రుణాలు అందించడంతో పాటు వారి కుటుంబాలకు వైద్యం, విద్యను చేరువ చేసి రైతు సంక్షేమాన్ని తన పాలనలో ప్రధాన భాగంగా మార్చారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సైతం విస్మరించలేని విధంగా రైతు సంక్షేమానికి వైఎస్సార్ బాటలు వేశారని ప్రశంసించారు. తన రాజకీయ ప్రస్థానంలో వైఎస్ఆర్ నాయకత్వంలో చీఫ్ విప్‌గా పనిచేయడం తనకు దక్కిన అరుదైన అవకాశమని భట్టి విక్రమార్క భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. 2009 ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన 74 మంది యువ ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించేందుకు వైఎస్సార్ సూచన మేరకు ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని చెప్పారు. ఆ తరగతులకు ప్రతిరోజూ హాజరైన వైఎస్సార్... దేశాన్ని సమైక్యంగా ఉంచుతూ పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని యువ ఎమ్మెల్యేలకు ఉద్బోధించారని తెలిపారు. జీవితాంతం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన చేసిన దిశానిర్దేశం ఇప్పటికీ తమకు నిత్య స్ఫూర్తిదాయకమని చెప్పారు. డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, డాక్టర్ కె.వి.పి. రామచంద్రరావుల మధ్య ఉన్న స్నేహం ఎందరికో ఆదర్శమని ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుల్బర్గాలో విద్యార్థి దశ నుంచే ప్రారంభమైన వీరి ప్రయాణంలో, అప్పట్లో విద్యార్థి రాజకీయాల్లో ఎదురైన సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్దకు వెళ్లేవారని, ఖర్గే గారు వారికి అండగా నిలబడి మార్గదర్శనం చేశారని గుర్తుచేశారు. మిత్రుడు భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలను సజీవంగా ఉంచేందుకు కె.వి.పి. రామచంద్రరావు 'డాక్టర్ వైఎస్ఆర్ అండ్ డాక్టర్ కెవిపి ఫౌండేషన్' స్థాపించి ఢిల్లీలో ఈ వేడుకను నిర్వహించడం వారి చిరకాల స్నేహానికి నిదర్శనమని కొనియాడారు. గ్రామీణ భారతదేశ అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, వైఎస్సార్ ఫౌండేషన్ నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ నిరసన

## మణికొండలో ఛార్జ్‌షీట్ విడుదల చేసిన పట్లోళ్ల కార్తిక్ రెడ్డి




**మణికొండ:** కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు, వైఫల్యాలను నిరసిస్తూ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాయి. బుధవారం సాయంత్రం మర్రిచెట్టు వద్ద మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్ల పరిధిలోని పలు పరిష్కారం కాని ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ నాయకులు 'ఛార్జ్‌షీట్' విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రజా సమస్యలపై నిలదీసిన నాయకులు:**
ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతున్నా స్థానిక సమస్యలను పట్టించుకోవడంలో ఘోరంగా విఫలమైందని కార్తిక్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా పలు కీలక సమస్యలపై ఛార్జ్‌షీట్ ద్వారా

**ప్రభుత్వాన్ని నిలదీశారు:**
పుప్పలగూడ అభివృద్ధి: పుప్పలగూడ అంబేద్కర్ భవనం పనులు, శ్మశానవాటిక రహదారి నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలి.

**బుల్కాపూర్ నాలా & మౌలిక సదుపాయాలు:** బుల్కాపూర్ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. కొత్తగా నిర్మించిన మున్సిపల్ భవనం వినియోగం, యువత కోసం క్రికెట్ గ్రౌండ్ నిర్మాణ నిధులు తక్షణమే విడుదల చేయాలి.

**పన్నులు & డ్రైనేజీ లెక్కలు:** ఆస్తిపన్నును పాత పద్ధతిలోనే కొనసాగించాలి. భూగర్భజలాలు, మురుగునీటి పారుదల పైప్‌లైన్లకు వెచ్చించిన ఖర్చుల లెక్కలను బహిర్గతం చేయాలి. రహదారులు ఽ విద్యుత్: రహదారుల విస్తరణతో పాటు రోడ్లకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను ప్రక్కకు జరపాలి.

**నివాస స్థలాలు & కాలనీల సమస్యలు:** నెమలి నగర్ వాసులకు వెంటనే ఇంటి నంబర్లు కేటాయించాలి. చిత్రపురి కాలనీకి సంబంధించిన ఖాళీ స్థలాల దస్తావేజుల వివరాలను బయటపెట్టాలి.

**అలకాపూర్ టౌన్‌షిప్:** అలకాపూర్ టౌన్‌షిప్‌లో నిలిచిపోయిన ప్రజా ప్రయోజన కార్యక్రమాలను తక్షణమే పునరుద్ధరించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొహిదా ఉద్దీన్ సెప్టెంబర్ 2:** వైఎస్ ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు.. నెహ్రూ ముందు చూపుతో దేశం ఆకలి కేకల నుంచి ఆహార ఎగుమతుల వరకు చేరుకుంది. దేశంలో మొట్టమొదటిసారిగా రైతు పండించే పంటకు మద్దతు ధరను అందించే చర్యలు చేపట్టిన ఘనత ఇందిరాగాంధీది. దేశంలో ప్రతీ ఒక్కరికీ ఆహారభద్రత కల్పించాలని సోనియా గాంధీ ఆహార భద్రత చట్టాన్ని తీసుకొచ్చారు. అగ్రికల్చర్ యాక్ట్ తీసుకొచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంచిన చరిత్ర ఇందిరాగాంధీ గారిది.. పీడీఎస్ విధానం తీసుకొచ్చి రేషన్ షాప్ ద్వారా నిత్యావసర సరుకులు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సొంతం.. తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సొంత బియ్యం అందిస్తున్నామంటే అనాటి కాంగ్రెస్ ప్రభుత్వాల కృషినే కారణం.. రైతులకు ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేసిన గొప్ప వ్యక్తి వైఎస్... ఆనాడు 1300 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దు చేసి.. రైతులపై కేసులు ఎత్తివేసి రైతుల గుండెల్లో వైఎస్ రారాజుగా నిలిచారు.. తెలంగాణలో సాగు నీరు అందించేందుకు ప్రాణహిత చేవెళ్ల, కల్వకుర్తి ఎత్తిపోతల, ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రారంభించిన ఘనత వైఎస్ ది, ఆనాడు వైఎస్




ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్ బీసీ ఇప్పుడు ఆగిపోయాయి వారి ఆశయాలను నూటికి నూరు శాతం కొనసాగిస్తాం.. ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్ బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితమిస్తాం.. వైఎస్ అభిమానులకు ఒక మాట గుర్తు చేస్తున్నా.. వైఎస్ చివరి కోరిక ఇంకా నెరవేరలేదు.. ఆయన రెండోసారి ప్రమాణస్వీకారం చేశాక ఒకే ఒక్క మాట చెప్పారు.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఆయన జీవిత లక్ష్యం అని ఒకే ఒక్క మాట చెప్పారు. కానీ ఆ కోరిక తీరకుండానే ఆయన మరణించారు.. దేశ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. కష్టాల్లో ఉన్నప్పుడు నాయకుడు అండగా నిలబడాలి. అండగా నిలబడ్డాన్ని చారిత్రక సందర్భం ఈరోజు ఈ దేశానికి అవసరం. దేశానికి బలమైన నాయకుడు రాహుల్ గాంధీ, రాహుల్ గాంధీని దేశానికి ప్రధాని చేయడమే వైఎస్ కు నిజమైన నివాళి.. ఆయన చివరి కోరిక నెరవేర్చాలంటే రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానినిచేయాలి. ఇందుకు మీ అందరి మద్దతు అవసరం. మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో మనమంతా కలిసి కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళులు

- **ప్రజా సంక్షేమ పథకాలతో వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు**




**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శంకర్‌పల్లి, సెప్టెంబర్ 2, చేవెళ్ల నియోజకవర్గం :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులు ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు ఎంతోమందికి ప్రయోజనం చేకూర్చాయని తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడపతి చంద్ర మౌళి మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ వ్యవస్థను తీసుకురావడంలో వైఎస్సార్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మాత తప్పని, మడమ తిప్పని నాయకుడిగా ప్రజల అభిమానాన్ని పొందిన వైఎస్సార్ ప్రజా ప్రస్థానం పాదయాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. ఆయన భౌతికంగా దూరమైనప్పటికీ ప్రజా సంక్షేమ కార్యక్రమాల రూపంలో నేటికీ ప్రజల హృదయాల్లో జీవించే ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్‌రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలే ప్రాతిపదికగా గ్రామాభివృద్ధి ప్రణాళిక



- **వికసిత్ గ్రామ ప్రణాళికపై గ్రామసభ.. నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సూచన**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శంకర్‌పల్లి, సెప్టెంబర్ 2, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మండల పరిధిలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపకల్పనపై గ్రామసభ సమావేశం నిర్వహించారు. పిల్లిగుండ్ల, గోపులారం గ్రామాల సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శంకర్‌పల్లి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల వాస్తవ అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక వసతులు, అభివృద్ధిలో ఉన్న లోటుపాట్లను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రవీణ్‌కుమార్ అన్నారు. భవిష్యత్‌లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని వృథా కాకుండా గ్రామస్థాయిలో సంరక్షించాలని సూచించారు. జలసిరి పథకంలో భాగంగా రైతులు పంట కుంటల నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. పంట కుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని, పంటలకు సాగునీటి లభ్యత మెరుగుపడుతుందని వివరించారు. ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టే కార్యక్రమంలో ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, సాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి



పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గ్రామాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రజలు తమ సమస్యలను తెలియజేసి అభివృద్ధి పనుల ఎంపికలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్వాతి కాంత్‌రెడ్డి, టీ. రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉమ, అమృత, సాంకేతిక సహాయకుడు యాదయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.



# కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలు' పచ్చి మోసం

- **దేవుడి సాక్షిగా ఒట్టేసి ప్రజలను వంచించిన కాంగ్రెస్**
- **వచ్చే నెల అన్నారు.. 100 రోజులన్నారు.. 1000 రోజులు కావస్తున్నా అమలు శూన్యం**
- **ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి**
- **రైతులు, మహిళలు, యువతను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్**
- **దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు:** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు', 420 హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను తీవ్రంగా వంచించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్....మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, సంక్షేమ పథకాల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులు దేవాలయాల్లో దేవుళ్ల సాక్షిగా ఒట్టు వేసి 'గ్యారెంటీ కార్డులు' పంపిణీ చేశారని ఆయన గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన మొదటి రోజే సంతకం చేసి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించారని తెలిపారు. అయితే 100 రోజుల గడువు దాటి దాదాపు 1000 రోజులు కావస్తున్నా హామీల అమలు మాత్రం శూన్యంగా ఉందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీల కారణంగా వివిధ వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలను రమావత్ రవీంద్ర కుమార్ వివరించారు.

**మహిళలకు:** 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో మహిళకు రూ.82,500 బకాయి ఉన్నారని.

**కళ్యాణలక్ష్మి:** పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, దేవరకొండ నియోజకవర్గంలో చెక్కులు పొందిన సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బకాయి ఉన్నారని.మహిళా విద్యార్థినులు: అర్హులైన విద్యార్థినులకు ఉచిత స్కూటర్ల పంపిణీ హామీని గాలికొదిలేశారని విమర్శించారు.రైతులు: ఎకరానికి రూ.15,000 రైతు భరోసా ఇస్తామని చెప్పి, పాత పథకం కింద ఇచ్చే మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వలేదని ఆరోపించారు. నాలుగు ఎకరాల రైతుకు రైతు భరోసా రూపంలోనే దాదాపు రూ.1,02,000 బకాయి ఉంచారన్నారు.పింఛన్లు: వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ.2,000 పింఛన్‌ను రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, పెంచాల్సిన రూ.2,000 చొప్పున ఒక్కో లబ్ధిదారునికి రూ.66,000 బకాయి పడిందన్నారు.

**దివ్యాంగులకు:** రూ.6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఒక్కో దివ్యాంగుడికి రూ.66,000 బకాయి ఉంచారన్నారు.రుణమాఫీ: రూ.2 లక్షల పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు.ధాన్యం బోనస్: వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ.500 బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇస్తామని చెప్పి, ఇప్పుడు నిబంధనల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఎకరానికి రూ.12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి రైతుకు రూ.75,000 వరకు బోనస్ బకాయి ఉందన్నారు.వ్యవసాయ కూలీలు: ఏడాదికి రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండేళ్లకు రూ.24,000 చొప్పున బకాయి ఉన్నారన్నారు.

**ఆటో డ్రైవర్లు:** ఏడాదికి రూ.12,000 చొప్పున రెండేళ్లకు రూ.24,000 ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. విద్యార్థులు: రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు హామీ అమలు కాలేదని, గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**నిరుద్యోగులు:** నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ.1,32,000 బకాయి పడిందన్నారు.

- **ఉద్యోగాలు:** రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువత, రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పూర్తి వైఫల్యం



- **హాలియాలో BRS ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా**

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**

**హాలియా భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల పూర్తయిన సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం హాలియాలో దీనా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో ఐస్టాండ్ నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రధాన సెంటర్ లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, 1000 రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతలు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. దాచుకోవడం, దోచుకోవడమే కాంగ్రెస్ నాయకుల ఎజెండా మారిందన్నారు. ఈ వెయ్యి రోజుల్లో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గాన్ని కూడా సంతృప్తి పరచలేకపోయారని, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలు, రైతు కూలీలు అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేసి మోసపోయామని ప్రజలు ఇప్పుడు గ్రహించారని అన్నారు. రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో రానున్నది BRS ప్రభుత్వమేనని, KCR నాయకత్వంలో నిజమైన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్,



BRS నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలి

- **కుట్టు మిషన్ల కొరకు ఇప్పటి వరకు 1,80,170 దరఖాస్తులు .. సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ**
- **బీసీ కుల సంఘాల కార్పొరేషన్ల చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి**
- **మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సొంత భవనల స్థలాల ఐడెంటిఫై కోసం ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ**
- **కళ్యాణ లక్ష్మి పథకం పై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో దరఖాస్తులు పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలి**
- **బీసీ సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ సెప్టెంబర్ 2: మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం దరఖాస్తులు, ప్రొక్యూర్‌మెంట్, టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కుట్టు మిషన్ల కోసం ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి 1,80,170 దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కుట్టు మిషన్ల ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన షెడ్యూల్, టెండర్ల తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. సెప్టెంబర్ 7వ తేదీలోపు ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15 తర్వాత ప్రీ-బిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెయ్యి కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన నియోజకవర్గాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేలోపు అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కుట్టు మిషన్ల పథకం అమలుపై సమీక్షిస్తామని మంత్రి తెలిపారు.

**బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు మౌలిక సదుపాయాలు**

ఇటీవల వివిధ బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు ఎన్నికైన చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని మంత్రి ఆదేశించారు. బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, వాటి పురోగతి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.

**బీసీ గురుకులాలపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలోని 327 మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై మంత్రి సమీక్షించాం



327 గురుకుల పాఠశాలల్లో ప్రస్తుతం 22 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్న నేపథ్యంలో మిగిలిన పాఠశాలలకు అవసరమైన భవనాలు, స్థలాలపై సమగ్ర నివేదికను ఈ నెల 15వ తేదీలోపు అందించాలని ఆర్‌సీవోలను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో బీసీ గురుకులాలకు స్థలాలు అందుబాటులో ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థలాలు లేని పరిస్థితిపై నియోజకవర్గాల వారీగా నివేదిక రూపొందించాలని సూచించారు. అవసరమైన చోట్ల జిల్లా కలెక్టర్ ద్వారా స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక నియోజకవర్గంలో మంజూరైన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు ఇతర నియోజకవర్గాల్లో కొనసాగుతున్న వాటిని



గుర్తించి, మంజూరైన నియోజకవర్గంలోనే పాఠశాల నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించి షిఫ్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో భవనాల అద్దెలు, ఇతర పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించేందుకు బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ, ఎంజేపీ సెక్రెటరీ, ఫైనాన్స్ సెక్రెటరీలతో సమావేశమై సమస్యలను క్లియర్ చేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు యూనిఫాంలు, షూస్, ఇతర మౌలిక సదుపాయాలు ఎంతవరకు పూర్తయ్యాయో, తక్కువ శాతం మాత్రమే పూర్తయిన పాఠశాలలు ఏవో గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై సమీక్ష**

ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్పెషల్ కేసులకు సంబంధించి గతంలో మంజూరైన స్కాలర్‌షిప్‌లు,వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

**కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి**

కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో 2023-26 మధ్య వచ్చిన దరఖాస్తులు, క్లియర్ చేసిన చెక్కులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**బీసీ స్టడీ సర్కిల్‌ను ఆధునీకరించాలి**

మారుతున్న కాలానికి అనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నాణ్యమైన శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ వివిధ ప్రాంతాల్లో అధ్యయనం చేసి,



గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలు, నైపుణ్య శిక్షణలకు సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల పంపిణీపై ఆరా**

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల భద్రత కోసం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఎంతమందికి అందించారో మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది గీత కార్మికులు ఉండగా, 40 వేల మంది శిక్షణ పూర్తి చేసుకున్నట్లు అధికారులు వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఎంతమందికి రక్షణ కిట్లు అందించారో వివరాలు సేకరించి, మిగిలిన వారికి కూడా త్వరగా అందించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి గ్రామంలో కనీసం 10 రక్షణ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నీరా కేఫ్, నందనం రీటెండర్లపై ఆదేశాలు**

నీరా కేఫ్‌కు సెప్టెంబర్ 7వ తేదీలోపు రీటెండర్ నిర్వహించాలని, నందనం ప్రాజెక్టుకు సెప్టెంబర్ 15వ తేదీలోపు రీటెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**ప్రతి నియోజకవర్గంలో మోడర్న్ దోబీఘాట్**

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక మోడర్న్ దోబీఘాట్ ఏర్పాటు చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొదటి దశలో ప్రామాణికంగా హుస్నాబాద్, హుజురాబాద్, చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో మోడర్న్ దోబీఘాట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రతి పథకం, కార్యక్రమం లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమాయాదేవి, ఎంజేపీ సెక్రెటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రెక్కింగ్‌కు వెళ్లేవారు ముందుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.. ఎందుకంటే..?

పర్వత ప్రాంతాల్లో ట్రెక్కింగ్‌కు వెళ్లడం ఉత్సాహాన్ని కలిగించే అనుభవమే. అయితే ఎత్తైన ప్రాంతాల్లో ట్రెక్కింగ్ చేయడానికి శారీరకంగా ఫిట్‌గా ఉండటం ఒక్కటే సరిపోదు. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం, బరువులు ఎత్తడం, మంచి స్టామినా ఉండటం వల్ల శరీరం తక్కువ ఆక్సిజన్ ఉన్న ఎత్తైన ప్రాంతాలకు సులభంగా అలవాటు పడుతుందని చెప్పలేం. అందుకే హై ఆల్టిట్యూడ్ ట్రెక్కింగ్‌కు వెళ్లే ముందు ఆరోగ్య పరిస్థితిని ఒకసారి అంచనా వేయడం ముఖ్యం. ఎత్తు పెరిగే కొద్దీ వాతావరణ పీడనం తగ్గుతుంది. దీంతో ప్రతి శ్వాసలో శరీరానికి అందే ఆక్సిజన్ పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా ఊపిరితిత్తులు, గుండెతోపాటు ఇతర అవయవాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా ఎత్తుకు శరీరం సరిగ్గా అలవాటు పడకముందే వేగంగా పైకి ఎక్కితే ఆల్టిట్యూడ్ సిక్‌నెస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**శరీరం తట్టుకుంటుందా..**

శారీరక ఫిట్‌నెస్, శరీరం ఎత్తైన ప్రాంతాలకు తట్టుకునే సామర్థ్యం రెండూ వేర్వేరు అంశాలు. క్రమం తప్పకుండా పరుగెత్తే వ్యక్తికి కూడా సరైన అక్లైమటైజేషన్ లేకుండా ఎత్తైన ప్రాంతాలకు వెళ్తే అనారోగ్య సమస్యలు వస్తాయి. సాధారణంగా సుమారు 2,450 మీటర్లకు పైగా ఎత్తులో నిద్రించే, ఆ ఎత్తుకు ఇంకా అలవాటు పడని ఎవరికైనా ఆల్టిట్యూడ్ ఇల్‌నెస్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిని ముందుగానే కచ్చితంగా అంచనా వేసే ఒకే ఒక్క సాధారణ పరీక్ష కూడా లేదు. గతంలో ఎత్తైన ప్రాంతాలకు వెళ్లినప్పుడు శరీరం ఎలా స్పందించింది, ఎంత వేగంగా ఎత్తుకు చేరుకుంటున్నారు అనే అంశాలు కూడా ముఖ్యమైన సూచికలుగా ఉంటాయి. అందుకే ట్రెక్కింగ్‌కు ముందు చేసే హెల్త్ చెకప్‌ను కేవలం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గా కాకుండా ఆరోగ్యపరమైన ప్రమాదాలను గుర్తించే ఒక ముందస్తు పరిశీలనగా చూడాలి. వయసు, గత వైద్య చరిత్ర, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ఫిట్‌నెస్ స్థాయి, వెళ్లబోయే ప్రాంతం ఎంత ఎత్తులో ఉంది వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన పరీక్షలను నిర్ణయించాలి.

**ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉన్నాయా..**

ముందుగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పరిశీలించడం ముఖ్యం. ముఖ్యంగా ఆస్తమా, దీర్ఘకాలిక దగ్గు, గతంలో క్షయవ్యాధి వచ్చిన చరిత్ర, ధూమపానం అలవాటు, స్లీప్ అప్నియా లేదా కారణం తెలియని శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నవారు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరాన్ని బట్టి ఆక్సిజన్ శాచురేషన్ పరీక్షతో పాటు పూర్తి శ్వాసకోశ ఆరోగ్య చరిత్రను పరిశీలించుకోవాలి. కొందరికి స్పైరోమెట్రీ వంటి పరీక్షలు కూడా అవసరమవుతాయి.

**బీపీ, షుగర్‌ను నిర్లక్ష్యం చేయొద్దు..**

బ్లడ్ ప్రెజర్, బ్లడ్ షుగర్ స్థాయిలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. ఎత్తైన ప్రాంతాల్లో శారీరక శ్రమ, చల్లని వాతావరణం, తక్కువ ఆక్సిజన్ లభ్యత, నిద్రలో మార్పులు వంటి



అనేక ఒత్తిళ్లు శరీరంపై ఒకేసారి ప్రభావం చూపుతాయి. ఈ పరిస్థితుల్లో అదుపులో లేని అధిక రక్తపోటు లేదా మధుమేహం మరింత సమస్యాత్మకంగా మారుతుంది. ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ట్రెక్కింగ్ ప్రణాళిక గురించి వైద్యుడితో ముందుగానే చర్చించడం మంచిది. కొంతమందికి గుండె ఆరోగ్యాన్ని కూడా పరీక్షించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వయసు ఎక్కువగా ఉన్నవారు, గుండె సంబంధిత ప్రమాద కారకాలు ఉన్నవారు, గతంలో గుండెకు సంబంధించిన లక్షణాలు ఉన్నవారు లేదా సంబంధిత వైద్య చరిత్ర ఉన్నవారికి వైద్యుల సూచన మేరకు ఈసీజీ లేదా వ్యాయామ సమయంలో గుండె పనితీరును అంచనా వేసే పరీక్షలు చేస్తూ ఉంటారు. అవసరాన్ని బట్టి కంప్లీట్ బ్లడ్ కౌంట్, బ్లడ్ గ్లూకోజ్, కిడ్నీ ఫంక్షన్ పరీక్షలు, ఈసీజీ లేదా ఎక్సర్‌సైజ్ అసెస్‌మెంట్ వంటి పరీక్షలు సూచిస్తారు. అయితే ప్రతి ఒక్కరికీ అన్ని పరీక్షలు అవసరం ఉండదు. ట్రెక్కింగ్‌కు ఎంచుకున్న మార్గం, ప్రయాణ ప్రణాళిక కూడా ఆరోగ్య అంచనాలో భాగమే.

**ఎలాంటి మందులను సూచిస్తారు..**

కొన్ని సందర్భాల్లో ఆల్టిట్యూడ్ సిక్‌నెస్ ప్రమాదాన్ని తగ్గించేందుకు అసిటజోలమైడ్ అనే మందును సూచిస్తారు. అయితే ఇది ప్రతి ఒక్కరికీ అవసరమని కాదు. అలాగే సరైన అక్లైమటైజేషన్‌కు ఈ మందు ప్రత్యామ్నాయం కూడా కాదు. ఆల్టిట్యూడ్ సిక్‌నెస్ కోసం ఏదైనా మందు తీసుకోవాలని భావించే వారు ముందుగానే వైద్య నిపుణుల సలహా తీసుకోవాలి. ఎత్తుకు వెళ్లిన తర్వాత శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. తలనొప్పితో పాటు వికారం, అసాధారణంగా తీవ్రమైన అలసట లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే అవి అక్యూట్ మౌంటెన్ సిక్‌నెస్‌కు సంకేతాలు అవుతాయి.

**హెల్త్ చెకప్ చేయించాలి..**

ట్రెక్కింగ్‌కు ముందు హెల్త్ చెకప్ చేయించుకోవడం వల్ల ఆల్టిట్యూడ్ సిక్‌నెస్ అసలు రాదని హామీ ఇవ్వలేం. అలాగే ఎత్తైన ప్రాంతాల్లో ప్రతి వ్యక్తి శరీరం ఎలా స్పందిస్తుందో కచ్చితంగా ముందుగానే చెప్పగలిగే ఒకే ఒక్క పరీక్ష కూడా లేదు. అయితే ఈ పరీక్షలు దాగి ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో, ఇప్పటికే ఉన్న వ్యాధులను నియంత్రణలో ఉంచుకోవడంలో, వ్యక్తిగత ప్రమాదాలను అంచనా వేయడంలో సహాయపడతాయి. కాబట్టి హై ఆల్టిట్యూడ్ ట్రెక్కింగ్‌కు సిద్ధమవుతున్నప్పుడు కేవలం జిమ్‌లో స్టామినా పెంచుకోవడంపైనే దృష్టి పెట్టకూడదు. ఊపిరితిత్తులు, గుండె, రక్తంలోని హిమోగ్లోబిన్, బ్లడ్ ప్రెజర్, షుగర్, వాడుతున్న మందులు, వెళ్లబోయే ప్రాంతం ఎత్తు, పైకి ఎక్కే వేగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సరైన ముందస్తు ఆరోగ్య పరిశీలన, తగిన అక్లైమటైజేషన్, శరీరం ఇచ్చే హెచ్చరికలను గమనించడం ద్వారా పర్వత ప్రయాణాన్ని మరింత సురక్షితంగా మార్చుకోవచ్చు.

# నిద్రలేమి సమస్యకు మెగ్నీషియం లేదా మెలటోనిన్.. ఏది చక్కగా పనిచేస్తుంది..

నిద్ర సరిగా లేకపోవడం రోజువారీ జీవనశైలిపై మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. నిద్రలేమి సమస్యలను ఎదుర్కొంటున్నవారు మెగ్నీషియం, మెలటోనిన్ వంటి సప్లిమెంట్ల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ఈ రెండూ ఒకే విధంగా పనిచేయవు. నిద్ర సమస్యకు కారణం శరీరంలో ఉన్న లోపాలు, నిద్ర సమయం వంటి అంశాలను బట్టి వీటి ప్రయోజనం మారుతుంది. శరీరానికి అవసరమైన ముఖ్యమైన ఖనిజాల్లో మెగ్నీషియం ఒకటి. ఇది 300కు పైగా జీవరసాయన ప్రక్రియల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా నాడీ వ్యవస్థ పనితీరును ప్రభావితం చేయడంతోపాటు, నిద్ర, విశ్రాంతికి సహాయపడే గాబా (గాబా) అనే న్యూరోట్రాన్స్‌మిటర్ నియంత్రణలోనూ భాగస్వామ్యం వహిస్తుంది.

**మెగ్నీషియం తగ్గితే..**

శరీరంలో మెగ్నీషియం స్థాయిలు తక్కువగా ఉన్నవారికి దీని సప్లిమెంటేషన్ కొంత ప్రయోజనం కలిగిస్తుంది. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ నిద్ర సమస్యలు ఎదుర్కొనే వృద్ధులు, ఒత్తిడి కారణంగా నిద్ర సరిగా పట్టని వారు మెగ్నీషియం ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ఇది కండరాల ఒత్తిడిని, శరీరంలోని టెన్షన్‌ను తగ్గించి విశ్రాంతికి సహాయపడుతుంది. మరోవైపు, మెలటోనిన్ అనేది మెదడు సహజంగా ఉత్పత్తి చేసే హార్మోన్. సాధారణంగా నిద్రపోయే సమయం దగ్గరపడినప్పుడు దీని ఉత్పత్తి పెరుగుతుంది. శరీరంలోని అంతర్గత జీవ గడియారాన్ని నియంత్రించడంలో మెలటోనిన్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరానికి నిద్ర సమయం వచ్చిందనే సంకేతాన్ని అందించడం ద్వారా నిద్రలోకి వెళ్లేందుకు సహాయపడుతుంది. జెట్ లాగ్ కారణంగా నిద్ర సమయం మారిపోయినవారికి మెలటోనిన్ ఉపయోగపడే అవకాశం ఉంటుంది. అలాగే షిఫ్ట్ ఉద్యోగులు, నిద్ర సమయం ఆలస్యంగా మారిపోయినవారు, శరీరంలోని సహజ నిద్ర-మెళకువ చక్రంలో మార్పులు వచ్చినవారికి కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

**పనితీరు భిన్నం..**

మెగ్నీషియం, మెలటోనిన్ రెండూ నిద్రకు సహాయపడినా వాటి పనితీరు భిన్నంగా ఉంటుంది. మెగ్నీషియం ప్రధానంగా శరీరం, కండరాలు విశ్రాంతి పొందేందుకు, నాడీ వ్యవస్థలోని కొన్ని ప్రక్రియలను నియంత్రించేందుకు సహాయపడుతుంది. మెలటోనిన్ మాత్రం శరీరానికి నిద్రపోయే సమయం వచ్చిందనే సంకేతాన్ని అందించడం ద్వారా నిద్ర చక్రాన్ని సరిచేయడంలో సహాయపడుతుంది. నిద్రపట్టకపోవడానికి ప్రధాన కారణం శరీరం లేదా మనసు రిలాక్స్ కాకపోవడం అయితే మెగ్నీషియం కొంత ఉపయోగపడుతుంది. నిద్ర సమయం పూర్తిగా మారిపోవడం, రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం వంటి సమస్యలు ఉంటే మెలటోనిన్ మరింత అనుకూలంగా ఉండే అవకాశం ఉంటుంది. మెలటోనిన్ సాధారణంగా మెగ్నీషియంతో పోలిస్తే వేగంగా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మెగ్నీషియం, మెలటోనిన్ రెండింటినీ కలిపి తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, వైద్య నిపుణుల సలహా తీసుకోవడం అవసరం.

## సమాచార హక్కు చట్టం 2005 పట్ల పిఐఓల నిర్లక్ష్యం





- **సహ చట్టం గురించి పిఐఓలకు తెలుసా..? - రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (ఆర్టీఐఏఎస్) రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్డు:** సమాచార హక్కు చట్టం-2005 పట్ల పలువురు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు (పిఐఓలు) నిర్లక్ష్యం వహిస్తూ సహ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం పట్ల ఏమాత్రం అవగాహన లేని వారు కూడా పిఐఓలుగా విధులు నిర్వహిస్తున్నారని, సహ చట్టం అంటే ఏమిటో, దరఖాస్తులకు ఎలా సమాధానం ఇవ్వాలి, ఎన్ని రోజుల్లో సమాచారం ఇవ్వాలి అనే ప్రాథమిక అంశాలపై కూడా అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాలని, సమాచారం అడగడం మన హక్కు అని, అడిగిన సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. సమాచారం ఎందుకు, ఎక్కడ, ఏమిటి అని అడిగే హక్కు అధికారులకు లేదన్నారు. సమాచారం ఇవ్వకపోతే ఆ ప్రజా సమాచార అధికారి ఐపీసీ సెక్షన్లు 166, 167, 217, 218, 219, 220, 420, 406, 407 మరియు 408 కింద నేర పరిధిలోకి వస్తారని, సమాచార నిబంధనలు ఉల్లంఘించి చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు కేంద్ర, రాష్ట్ర కమీషనర్లు కూడా సమాచారం ఇవ్వని వారిని జైలుకు పంపవచ్చని చట్టంలో పేర్కొనబడిందని తెలిపారు.

**ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన సెక్షన్లు :**

సెక్షన్ 2(ఎఫ్) ప్రకారం : సమాచార నిర్వచనం – కార్యాలయాల్లో రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ-మెయిల్స్, అభిప్రాయాలు, పుస్తకాలు, సీడీలు, డీవీడీలు మొదలైనవి.

సెక్షన్ 6(1) ప్రకారం : తెల్ల కాగితంపై రాసి నేరుగా గాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని పిఐఓకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారునికి వయస్సు, స్థానికతతో సంబంధం లేదు. దరఖాస్తుకు ప్రత్యేక ఫారం లేదు.

సెక్షన్ 6(2) ప్రకారం : సమాచారం ఎందుకు కావాలో చెప్పాల్సిన అవసరం లేదు.

సెక్షన్ 6(3) ప్రకారం : కోరిన సమాచారం మరో శాఖకు సంబంధించినది అయితే దరఖాస్తును సంబంధిత శాఖకు బదిలీ చేసే బాధ్యత అధికారులదే.

సెక్షన్ 7(1) ప్రకారం : 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలి. వ్యక్తి జీవితానికి, స్వేచ్ఛకు సంబంధించిన అంశం అయితే 48 గంటలలోపే ఇవ్వాలి.

సెక్షన్ 7(6) ప్రకారం : గడువులోపు సమాచారం ఇవ్వకపోతే సమాచారాన్ని ఉచితంగా ఇవ్వాలి.

సెక్షన్ 7(3) ప్రకారం రుసుము వివరాలు : కోర్టు సంబంధిత దరఖాస్తుకు రూ. 25/-, మిగతా శాఖలకు రూ. 10/- మాత్రమే. ప్రతి ఏ-4 పేజీకి రూ. 2/-, సీడీకి రూ. 100/-, ఫ్లాపీకి రూ. 50/-, డీవీడీకి రూ. 200/- చెల్లించాలి. కోర్టులో ప్రతి పేజీకి రూ. 5/-.

సెక్షన్ 19(1) & 19(3) ప్రకారం : 30 రోజుల్లో సమాచారం రాకపోతే మొదటి అప్పీలు, 90 రోజులలోపు రాష్ట్ర/కేంద్ర సమాచార కమీషన్ కు రెండవ అప్పీలు చేసుకోవచ్చు.

సెక్షన్ 20(1) ప్రకారం : సమాచారం ఇవ్వకపోతే లేదా తప్పుడు సమాచారం ఇస్తే రోజుకు రూ. 250 చొప్పున గరిష్టంగా రూ. 25,000 వరకు జరిమానా విధించవచ్చు.

"సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసిన ప్రతి దరఖాస్తుదారుడు వినియోగదారుడే. 30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే వినియోగదారుల ఫోరమ్ కు వెళ్లవచ్చు. సెక్షన్ 26 ప్రకారం సహ చట్టాన్ని ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు కమీషన్లదే" అని డా. కిషన్ నాయక్ అన్నారు. ప్రతి పౌరుడు విరివిగా సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్టడీ ఫ్రమ్ హోమ్ -2

చిన్నప్పటినుంచీ నాకు ఏది దొరికితే దాన్నే ఇష్టపడటం, దానితోనే రాజీ పడటం, మనసుకు సర్దిచెప్పుకోవడం నా మనస్తత్వం. ఎప్పుడైతే నేను బీఏ చదవాలని నిర్ణయించుకున్నానో, అప్పటినుంచి ఆడిగ్రీని ప్రేమించడం మొదలు పెట్టాను. అప్పట్లో డిగ్రీలన్నిటిలో బీఎస్సీ కొంచెం గొప్పగా ఉండేది, ఆ తరువాత బీకాం. డిగ్రీలన్నీ ఒక్కటే అయినప్పటికీ బీఏ అనేది పై రెండిటితో పోలిస్తే కొంచెంతక్కువ. అది ఆడవాళ్లు మాత్రమే చదువుతారనే ఒక అపోహ కూడా ఉండేది.

గురువారం, సెప్టెంబర్ 03, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# టాస్ వేయడానికే రోజంతా పడుతుంది



## • పాక్‌ను ట్రోల్ చేసిన పీటర్సన్!

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా 2 మ్యాచ్‌లు ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. మూడో టెస్టుకు ముందే మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘాలతో సహా ఏడుగురు ఆటగాళ్లను స్వదేశానికి పంపివేస్తూ పీసీబీ తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సీనియర్లను ఇంటికి పంపి వారి స్థానంలో ఐదుగురు అరంగేట్రం చేయని కొత్త ఆటగాళ్లను ఎంపిక చేయడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు, మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ఈ పరిణామాలపై ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ తనదైన శైలిలో స్పందించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌పై హాస్యభరితమైన కామెంట్లు చేశారు. “ప్రతి మ్యాచ్‌కి ముందు జరిగే విలేకరుల సమావేశంలో జట్లలో జరిగిన మార్పుల గురించి వ్యాఖ్యాతలు కెప్టెన్లను అడుగుతారు. ఇప్పుడు నా ఫ్రెండ్ బాబర్‌కు అది చాలా సుదీర్ఘమైన సమావేశం కానుంది. ఈ లెక్కన టాస్ వేసే ఘట్టం మ్యాచ్‌కి ఒక రోజు ముందే ప్రారంభించాలేమో” అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్, వ్యాఖ్యాత రమీజ్ రాజా కూడా తన సొంత క్రికెట్ బోర్డుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. “క్రికెట్ చరిత్రలో సిరీస్ మధ్యలో ఒక జట్టు ఇలా ఏడుగురు ఆటగాళ్లను, కోచ్‌లను మార్చడం నేను ఎప్పుడూ చూడలేదు. పాకిస్థాన్ నిజంగా ఒక కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లా ఉంది.. సీజన్ మధ్యలోనే మేనేజర్‌ను తీసేసినట్లు చేస్తున్నారు. మరో పది రోజులు ఆగి సిరీస్ ముగిసాక ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది” అని రమీజ్ రజా పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో మూడో టెస్టుకు ముందు పాక్ జట్టులో మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, రాజావుల్లా, అరాఫత్ మిన్హాస్, ఇమ్రాన్ రంధావా వంటి ఐదుగురు అన్ క్యాప్డ్ ఆటగాళ్లను ఎంపిక చేశారు. వీరికి తోడు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను తొలగించి వారి స్థానంలో మైక్ హెస్సన్, యాష్లే నాఫ్కేలను నియమించారు. ఎన్నో వివాదాలు, ట్రోల్స్ మధ్య సెప్టెంబర్ 9న బర్మింగ్‌హామ్ వేదికగా జరగనున్న ఆఖరి టెస్టులో బాబర్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# పాక్ క్రికెట్‌ను కుదిపేస్తున్న వివాదాలు



ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టులో చోటుచేసుకున్న ఊహించని మార్పుల సంచలనం చల్లారకముందే పీసీబీకి మరో పెద్ద షాక్ తగిలింది. పాకిస్థాన్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో సభ్యుడిగా ఉన్న ఆ జట్టు మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్ .. తన పదవికి రాజీనామా చేశాడు.

లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ చేతిలో 194 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత పీసీబీ తీసుకున్న నిర్ణయాలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే మిస్బా బోర్డుకు తన నిర్ణయాన్ని వెల్లడించాడు. మూడో టెస్టుకు ముందు మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘా వంటి ఏడుగురు ప్రధాన ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించడం, అలాగే ప్రధాన కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తొలగించడం వంటి నిర్ణయాల్లో మిస్బాను బోర్డు సంప్రదించలేదని తెలుస్తోంది. జాతీయ ఎంపిక కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నప్పటికీ, తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై అతడు తీవ్ర అసంతృప్తి చెందాడు. ఈ క్రమంలోనే సెలెక్టర్ పదవితో పాటు లాహోర్‌లోని నేషనల్ క్రికెట్ అకాడమీ బ్యాటింగ్ కన్సల్టెంట్ బాధ్యతల నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్ 0-2తో చేజారడం, మూడో టెస్టులో ఘోర పరాభవం నుంచి తప్పించుకునేందుకు పీసీబీ ఏకంగా ఐదుగురు సరికొత్త అన్ క్యాప్డ్ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, మహమ్మద్ ఇమ్రాన్ రంధావా, రాజావుల్లా వంటి యువ ఆటగాళ్లను జట్టులో చేర్చింది. పరిమిత ఓవర్ల జట్టు కోచ్‌గా ఉన్న మైక్ హెస్సన్‌ను టెస్ట్ జట్టుకు కూడా హెడ్ కోచ్‌గా నియమించింది. అయితే గత 20 టెస్టుల్లో 15 ఓటములతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న పాకిస్థాన్ జట్టులో ఈ మార్పులు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయో వేచి చూడాలి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో మిస్బా ఉల్ హక్ చాలా ఏళ్లుగా భాగంగా ఉన్నాడు. 2019లో అతడు ఒకే సమయంలో హెడ్ కోచ్, చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత 2020లో చీఫ్ సెలెక్టర్ పదవికి, 2021లో హెడ్ కోచ్ బాధ్యతలకు స్వస్తి చెప్పాడు. తిరిగి 2023లో సలహాదారుగా, 2024 మార్చిలో నాలుగో సభ్యుడిగా సెలక్షన్ కమిటీలో చేరాడు. ఇటీవల ముల్తాన్‌లో జరిగిన జాతీయ ఛాంపియన్స్ కప్‌లో పాకిస్థాన్ గోల్డ్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించి విజేతగా నిలిపారు. కానీ ప్రస్తుత సంక్షోభ పరిణామాల నేపథ్యంలో మిస్బా.. పీసీబీకి పూర్తిగా దూరమయ్యాడు.

# ప్రపంచకప్ కోసం రోహిత్ అనుభవం జట్టుకు ఎంతో అవసరం



## కోహ్లీ ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్, అల్టిమేట్ ఫినిషర్

## దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్

భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. “2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం” అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తుచేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు. ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. “ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది” అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. “ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియజేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు” అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు. 314 వన్డేల్లో 54 సెంచరీలతో దాదాపు 15 వేల పరుగులు చేసిన కోహ్లీ గణాంకాలే అతని సత్తాను తెలియజేస్తాయని అన్నాడు.

# తేలిపోనున్న రోహిత్ భవితవ్యం..

## - బీసీసీఐ కీలక సమావేశం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అత్యున్నత స్థాయి సమావేశానికి సిద్ధమైంది. గురువారం ముంబైలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్‌లో ఈ మీటింగ్ నిర్వహించనుంది. ఈ సమావేశానికి సంబంధించిన ఎజెండాను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఐర్లాండ్, ఇంగ్లండ్, శ్రీలంక పర్యటనల్లో భారత జట్టు ప్రదర్శనపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, బీసీసీఐ సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాజరుకానున్నారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వర్చువల్‌గా పాల్గొననున్నాడు. సీసీ టీ20 ప్రపంచ కప్ విజయానంతరం.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ జట్టు దారుణంగా విఫలమైంది. వరుసగా 6 టీ20 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించలేకపోయింది. ఈ ఫలితాలపై బీసీసీఐ అప్పట్లోనే ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వైఫల్యాలపై ఖచ్చితంగా సమీక్ష చేస్తామని సెక్రటరీ దేవజిత్ సైకియా అప్పట్లోనే మీడియాకు తెలిపారు. కానీ అనివార్య కారణాల వల్ల ఈ సమావేశం ఇప్పటి వరకు జరగలేదు. భారత జట్టు ప్రదర్శనతో పాటు భవిష్యత్తు ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భవితవ్యంపై బీసీసీఐ, సెలెక్షన్ కమిటీల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. వన్డే ప్రపంచకప్ 2027 వనకు రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం కష్టమని వార్తలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ అంటూ కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ వార్తలను బీసీసీఐ ఖండించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ భవితవ్యంపై కూడా ఈ సమావేశంలో చర్చించినున్నట్లు తెలుస్తోంది. జట్టులో కొనసాగించాలా? వద్దా? అనేదానిపై బీసీసీఐ, మేనేజ్‌మెంట్ ఏకాభిప్రాయానికి రానుంది. ఈ సమావేశం అనంతరం రోహిత్ భవితవ్యంపై స్పష్టత రానుంది. అప్‌కమింగ్ న్యూజిలాండ్ పర్యటనలో అనుసరించాల్సి వ్యూహాలపై కూడా చర్చ జరగనుంది. అంతేకాకుండా జట్టు వేధిస్తున్న ఆటగాళ్ల గాయాల బెడద గురించి సుదీర్ఘంగా చర్చించనున్నారు. ముఖ్యంగా సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌ను వివరణ కోరనున్నారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడగింపుతో పాటు, భారత జట్టు నిర్వహణలో వీవీఎస్ లక్ష్మణ్‌కు మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై కూడా చర్చలు జరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 18న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కంటే ముందే ఈ ఉన్నత స్థాయి భేటీ జరుగుతుండటంతో.. ఇక్కడ తీసుకునే నిర్ణయాలు భారత క్రికెట్ భవిష్యత్తును నిర్దేశిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వనున్న భారత్

స్పోర్ట్స్ డెస్క్: మొట్టమొదటి మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యమివ్వనుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ఇవాళ(బుధవారం)ప్రకటించింది. వాస్తవానికి ఈ టోర్నీ శ్రీలంకలో జరగాల్సి ఉంది. అయితే శ్రీలంక క్రికెట్ బోర్డు పరిపాలన వ్యవహారాల్లో ఆ దేశ ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందన్న కారణంగా ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ఈక్రమంలో ఈ టోర్నీ నిర్వహించేందుకు భారత్‌కు అవకాశం లభించింది. వాస్తవానికి టోర్నమెంట్ నిర్వహణకు బంగ్లాదేశ్, భారత్, దక్షిణాఫ్రికాలను ఐసీసీ ఆప్షన్లుగా పెట్టుకుంది. అయితే చివరకు ప్రత్యామ్నాయ ఆతిథ్య దేశంగా భారత్‌ను ఐసీసీ సిఫార్సు చేసింది. ఈ నిర్ణయాన్ని ఇవాళ(సెప్టెంబర్ 2) ఐసీసీ బోర్డు ఆమోదించింది. ఇక టోర్నీ విషయానికి వస్తే.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు జరగనుంది. మ్యాచ్‌లు




ముంబై, వడోదర అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. ఇక టోర్నీలో పాల్గొనే జట్ల అర్హతలను కూడా ఐసీసీ వెల్లడించింది. కటాఫ్ డేట్ అయిన జులై 6 నాటికి మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో తొలి ఆరు స్థానాల్లో ఉన్న జట్లు ఛాంపియన్స్ ట్రోఫీలో పోటీపడనున్నాయి. ఆ విధంగా చూస్తే.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి. ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్న పాకిస్థాన్ ఈ టోర్నీకి దూరమైంది. టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్-2లో నిలిచిన జట్లు ఫిబ్రవరి 28న జరిగే ఫైనల్‌లో తలపడతాయి.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.




# ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళ నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా
టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.




# సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు





బాలీవుడ్ దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో నమోదైన పిటిషన్లను విచారించిన న్యాయస్థానం, దిశా సాలియాన్ అనుమానాస్పద మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది.వివరాల్లోకి వెళితే... జూన్ 2020లో ముంబైలోని మలాడ్ ప్రాంతంలో ఉన్న 14వ అంతస్తు భవనం నుంచి కిందపడి దిశా సాలియాన్ మృతి చెందారు. ఆమెది ఆత్మహత్య అని మొదట్లో పోలీసులు పేర్కొన్నప్పటికీ... ఆ తర్వాత తీవ్ర అనుమానాలు, రాజకీయ ఆరోపణలు వ్యక్తమయ్యాయి.మూడేళ్లకు పైగా కేవలం యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ ప్రాతిపదికన మాత్రమే దర్యాప్తును కొనసాగించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపి నిజాన్ని బయటకు తీసేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి సమగ్రంగా విచారించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.
గతంలో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరేపై దిశా తండ్రి సతీశ్ సాలియాన్ ఆరోపణలు చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరగా... సరైన ఆధారాలు లేకుండా ఎవరినీ నిందితులుగా పేర్కొనలేమని, అయితే పారదర్శక దర్యాప్తు అత్యవసరమని కోర్టు పేర్కొంది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణానికి కొన్ని రోజుల ముందే ఈ ఘటన జరగడంతో, సీబీఐ విచారణ నిర్ణయం బాలీవుడ్ తో పాటు దేశవ్యాప్తంగా మళ్లీ తీవ్ర చర్చనీయాంశమైంది.

# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల




సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది.ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

---------

# పరికిణీలో ఆకట్టుకుంటున్న కయాదూ లోహర్!

ఇటీవల కాలంలో హీరోయిన్లు ఒకవైపు గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే.. మరొకవైపు తమ సినిమా ప్రమోషన్స్ కూడా ఇదే ఇంస్టాగ్రామ్ ద్వారా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు ఇంటర్వ్యూలో పాల్గొంటూ.. మరొకవైపు ఇలా గ్లామర్ తో కూడా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.. అలాంటి వారిలో కయాదు లోహర్ కూడా ఒకరు. 4 అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా గత కొన్ని రోజులుగా వరుస గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. నేడు సాంప్రదాయంగా లంగా వోణీలో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. గోల్డెన్ కలర్ తో డిజైన్ చేసిన ఈ లంగా వోణీలో అమ్మడి అందం రెట్టింపు అవుతోందని చెప్పవచ్చు. జడ దువ్వుకొని కింద రిబ్బన్ కట్టుకొని చాలా అందంగా కనిపించింది కయాదు లోహర్. పాలమీగడ లాంటి మేని ఛాయతో మైమరిపింప చేసింది. ముఖ్యంగా ఒకవైపు ఈమె నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా అందంగా తయారయింది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం ది ప్యారడైజ్. ఇదివరకే వీరి కాంబినేషన్లో దసరా సినిమా వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక అందుకే మళ్ళీ వీరిద్దరి కాంబినేషన్లో సినిమా ప్రకటించడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు వీరిద్దరి కాంబినేషన్లో వస్తున్న ది ప్యారడైజ్ మూవీ నుండి విడుదల చేసిన ప్రతి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. పైగా సినిమా నుండి విడుదల చేసిన పాటలు కూడా యూట్యూబ్లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. అలాంటి చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్గా అవకాశం అందుకుంది.







# కుటుంబానికి ఇచ్చే ప్రేమే ప్రజలకు పంచుతున్నాడు..

## నిండు నూరేళ్లు వర్ధిల్లు పవన్: చిరంజీవి



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తన తమ్ముడు కుటుంబం పట్ల చూపించే ప్రేమాభిమానాలనే, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా చూపిస్తాడని చిరంజీవి కొనియాడారు. ప్రేమ, విశ్వసనీయత, సంకల్పం, బాధ్యత వంటి గుణాలున్న వ్యక్తి పవన్ అని ప్రశంసించారు.
ప్రజలకు మేలు చేయాలనే తపన పవన్‌లో ప్రతిక్షణం కనిపిస్తుందని, ఈ లక్షణాలను తాను చిన్నప్పటి నుంచి గమనిస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. ఏ పని చేపట్టినా అందులో పూర్తిగా నిమగ్నమై, ఎంతో మందికి మేలు చేయాలనే తపనతో ప్రతి అడుగు వేస్తాడని వివరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ పనితీరుపై చిరంజీవి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.
గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అంకితభావంతో పనిచేస్తున్నాడని తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ పాలనలో పవన్ తనదైన ప్రత్యేక ముద్ర వేస్తున్న తీరును చూసి గర్వపడుతున్నానని అన్నారు.ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, మారుమూల ప్రాంతాలకు సైతం అభివృద్ధిని తీసుకెళ్తున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని చిరంజీవి తన సందేశంలో పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న పిఠాపురం ప్రజలకు కేవలం ఒక ప్రజాప్రతినిధిగానే కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నాడని అన్నారు. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తాడు కల్యాణ్ బాబు" అని చిరంజీవి ఆప్యాయంగా పేర్కొన్నారు.భవిష్యత్తులో తెలుగు ప్రజలందరూ మెచ్చుకునే నాయకుడిగా తన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తన తమ్ముడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని, మరింత శక్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలని తమ ఇలవేల్పు అయిన ఆంజనేయస్వామిని ప్రార్థిస్తున్నట్లు చిరంజీవి తన సందేశాన్ని ముగించారు. అన్నయ్యగా చిరంజీవి చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888